# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 384 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.01.06.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## నేడు కోనసీమ జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన



అమరావతి నివాస్ న్యూస్ మే 31

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఏపీ సీఎం చంద్రబాబు నాయు డు శనివారం పర్యటించను న్నారు. కాంట్రేనికొన మండలం చెయ్యేరు,లో నిర్వహించనున్న పింఛన్ల పంపిణీ పీ 4 కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నారు. ఈ పర్యటనకు అధికార యంత్రాంగం విస్తృత స్థాయిలో భారీ ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమైంది. హెలిప్యాడ్‌తోపాటు రహదారులు అభివృద్ధి, సీఎం పాల్గొనే రెండు ప్రాంతాల్లో బహిరంగ సభలకు భారీ వేదికలు సిద్ధమయ్యాయి. ఉపాధి హామీ పథకం ద్వారా చెరువు పూడికతీత పనులకు సీఎం శ్రీకారం చుట్టనున్నారు. ఆరు గంటలపాటు రెండు గ్రామాల్లో జరిగే సీఎం పర్యటనకు అనూహ్యమైన రీతిలో భద్రతా చర్యలు చేపట్టారు. శుక్రవారం సా యంత్రం సీఎం కాన్వాయ్ తో అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, డీఐజీ అశోక్‌కుమార్, ఎస్పీ బి.కృష్ణారావు, అడిషనల్ ఎస్పీ ప్రసాద్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, ఎమ్మెల్యే దాట్ల బుచ్చిరాజు తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు. సుమారు 700 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో భారీ బందో బస్తు ఏర్పాటుచేశారు. విద్యుత్ సరఫరాకు అంత రాయం లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్ట దంతోపాటు సభావేదికల వద్ద భారీ సామర్థ్యం కలిగిన జన రేటర్లను ఏర్పాటుచేశారు. ఎండతీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక కూలర్లు, ఏసీలు ఏర్పాటుచేశారు. తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు వంటివి ప్రజల కోసం సిద్ధం చేస్తున్నారు. అతిథుల కోసం ప్రత్యేక భోజన ఏర్పాట్లు సిద్ధం చేశారు. కాగా సీఎం చంద్రబాబు శనివారం నాటి పర్యటనకు సంబంధించి కాన్వాయ్ ట్రయల్ రన్‌ను అధికారులు పకడ్బందీగా నిర్వహించారు. హెలిప్యాడ్ నుంచి ట్రయల్ రన్ ప్రారంభమై సత్తెమ్మ తల్లి గుడి మీదుగా చెయ్యే రు గున్నేపల్లి, చెయ్యేరు వరకు నిర్వహించారు. సీఎం పాల్గొనే కార్యక్రమాల వద్ద కూడా ట్రయల్ రన్ నిర్వహించారు.కొత్తపేట ఆర్డీవో శ్రీకర్, మంత్రి సుభాష్, సీఎం పర్యటన కమిటీ సారథి పెందుర్తి వెంకటేష్, పలువురు నేతలు ట్రయల్ రన్‌లో పాల్గొన్నారు. తర్వాత కొన్ని సూచనలు చేసి, వాటిని సరిదిద్దాలని అధికారులను ప్రజాప్రతి నిధులు కోరారు.

## జూన్ మొదటి వారంలోనే రేవంత్ రెడ్డి, మంత్రివర్గ విస్తరణ?

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 31



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ నేతలు ఎదురుచూస్తున్న క్యాబినెట్ విస్తరణకు రంగం సిద్ధమైం ది. జూన్ తొలి వారంలో విస్తరణ కార్యక్రమం జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో పలువురు కొత్త నేతలకు మంత్రివర్గంలో స్థానం కల్పించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త మంత్రుల జాబితాను ఖరారు చేసేందుకు ఢిల్లీ వెళ్లారు. అక్కడ ఆయన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు రాహుల్ గాంధీతో కీలక చర్చలు జరపనున్నారు. ఈ విస్తరణ ద్వారా పాలనా వ్యవహారాల్లో మరింత సమర్థతను తీసుకురావా లని, అలాగే పార్టీలో సమ తూకాన్ని సాధించాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. సామాజిక వర్గాలవారీగా విశ్లేషణ రాష్ట్ర మంత్రివర్గం లో స్థానం పొందే నేతల పేర్లను కాంగ్రెస్ అధిష్టానం దాదాపు ఖరారు చేసినట్లు తెలిసింది. అయితే తీసుకొనేది నలుగురినా లేక ఐదుగురినా? అనే అంశంపై స్పష్టత రాలేదు. గతంలో గుర్తించిన పేర్లపైమరోమా రు చర్చించారు. ఇందులో మహబూబ్‌నగర్ జిల్లా నుంచి వాకిటి శ్రీహరి, నిజామాబాద్ జిల్లా నుంచి పి.సుదర్శన్‌రెడ్డి, నల్లగొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, బాలూనాయక్, రంగారెడ్డి జిల్లా నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి, టి.రామ్మోహన్‌రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రేమ్‌సాగర్‌రావు, గడ్డం వివేక్, కరీంనగర్ జిల్లా నుంచి ఆదిశ్రీనివాస్, మైనారిటీ కోటాలో షబ్బీర్ అలీ, ఆమేర్ అలీఖాన్‌ల పేర్లు ఉన్నాయి. కొత్త మంత్రుల ఎంపికలో అనేక అంశాలను పరిగణన లోకితీసుకోనున్నారు. సామాజికసమీకరణాలు, ఎన్నికల సమయంలో ఇచ్చినహామీలు,ఉమ్మడి జిల్లాలవారీగా ప్రాతినిధ్యం వంటి అంశాలుప్రాధాన్య తను,సంతరించుకోనున్నా యి. అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా, అలాగే ప్రాంతీయ సమతుల్యతను పాటించేలా జాబితాను రూపొందించే అవకాశం ఉంది. పార్టీ పెద్దలతో సీఎం రేవంత్ సమావేశం అనం తరం.. ఏ క్షణమైనా కొత్త మంత్రులను ఖరారు చేసే అవకాశం ఉంది. ఈసారి తెలంగాణ క్యాబినెట్‌లో రెడ్డి సామాజిక వర్గం నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అలాగే ఎస్సీ మాల సామాజిక వర్గంనుంచి వివేక్‌పేర్లుదాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. వీరిద్దరిని ఎన్నికల సమయంలోనే పార్టీ అధికారంలోకి వస్తే మంత్రి పదవి గ్యారంటీ అనే హామీతో కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. ఈ నేపథ్యంలో, వారికి పదవులు దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

## జూన్ 2 విడుదల రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వరుసగా కొత్త స్కీంలు, ప్రోగ్రాంలు ప్రారంభం

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 31




'మిషన్ 26 డేస్' పేరుతో చర్యలు వేగవంతం చేసిన సర్కార్ రాజీవ్ యువ వికాసం శాంక్షన్ లెటర్ల పంపిణీ మొదటివారంలో ఇందిరమ్మ ఇండ్లకు ప్రారంభోత్సవం రైతు భరోసా పెండింగ్ నిధుల చెల్లింపునకు నిర్ణయం మూడో తేదీన షురూ కానున్న రెవెన్యూ సదస్సులు గ్రామాలకు కొత్త జీపీవోలు.. ఉద్యోగుల డిమాండ్లపైనా ప్రకటన ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సర్కారు.. ఎమ్మెల్యేలూ ఫీల్డ్‌లోనే ఉండాలని ఆదేశాలు జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను ప్రారంభించాలని రాష్ట్ర సర్కారు భావిస్తున్నది. దీంతోపాటు ఇప్పటికే మొదలైన స్కీములను స్పీడప్ చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం ప్రత్యేకంగా "మిషన్ 26 డేస్" పేరుతో పలు కొత్త పథకాలు, కార్యక్రమాల అమలును వేగవంతం చేస్తున్నది. లోకల్ బాడీస్ ఎన్నికలకు వెళ్లాలని భావిస్తున్న ప్రభుత్వం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నాటి నుంచి వరుసగా రాజీవ్ యువ వికాసం, గ్రామ పాలనా అధికారులకు అపాయింట్మెంట్ ఆర్డర్లు, ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం లాంటి కార్యక్రమాలు చేపట్టబోతున్నది. దీంతో పాటు రైతు భరోసా పెండింగ్ నిధుల చెల్లింపునకూ నిర్ణయం తీసుకుంది. 3వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా భూసమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు ప్రారంభించబోతున్నది. అందులో భాగంగా రెవెన్యూ ఆఫీసర్ల సెలవులను రద్దు చేసింది. గ్రామాలకు కొత్త జీపీవోలను నియమించడంతో పాటు ఉద్యోగుల డిమాండ్లపైనా ప్రభుత్వం నుంచి ప్రకటన వచ్చే చాన్స్ ఉంది. రాష్ట్ర అవతరణ వేడుకలు, కొత్త పథకాల ప్రారంభం నేపథ్యంలో ఎమ్మెల్యేలంతా తమ నియోజకవర్గాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. పథకాల అమలును పర్యవేక్షించడంతో పాటు ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని సూచించింది. –

యువ వికాసం.. ఇందిరమ్మ ఇండ్లపై ఫోకస్

రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున ప్రతిష్టాత్మక రాజీవ్ యువ వికాసం స్కీంను సర్కారు ప్రారంభించనుంది. యువత సాధికారత, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే లక్ష్యంతో రాజీవ్ యువ వికాసం స్కీంకు రూపకల్పన చేశారు. నాలుగు నెలల్లో 5 లక్షల మందికి ఈ పథకం అందజేయనున్నారు. దశల వారీగా అమలు చేయనున్న ఈ పథకంలో తొలుత రూ. లక్షలోపు వారికి సబ్సిడీ అందజేయనున్నారు. ప్రతినెలా రూ.1500 కోట్ల చొప్పున రూ.6 వేల (మిగతా 3 లో)

## ఒకే షిఫ్ట్‌లో నీట్ పిజి పరీక్ష

నివాస్ న్యూస్ ప్రతినిధి

న్యూఢిల్లీ : నీట్ పిజి–2025 ప్రవేశ పరీక్షను ఒకే షిఫ్ట్‌లో నిర్వహించాల్సిందేనని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ ప్రవేశ పరీక్షను జూన్ 15న రెండు విడతల్లో నిర్వహించి, జులై 15న ఫలితాలు విడుదల చేస్తామని నేషనల్ ఎగ్జామినేషన్ బోర్డ్ (ఎన్‌ఇబి) గతంలో ప్రకటించింది. పరీక్షను రెండు విడతల్లో నిర్వహించడం వల్ల ప్రశ్నల క్లిష్టతస్థాయి మారి కొందరు అభ్యర్థులు నష్టపోయే అవకాశం ఉందంటూ సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది. ఒకేవిడతలో నిర్వహించేలా బోర్డ్‌ను ఆదేశించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిపై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సంజరుకుమార్, జస్టిస్ ఎన్‌వి అంజారియాలతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణజరిపింది. ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహణకోసం కేంద్రాలు, సమయం సరిపోదంటూ ఎన్‌ఇబి చేసిన వాదనలను ధర్మాసనం తోసిపుచ్చింది. రెండు షిఫ్ట్‌లలో నిర్వహించడం ఏకపక్షతకు దారితీసే అవకాశం ఉందని పేర్కొంది.






## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి సీతక్క



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 31

అంగన్వాడి టీచర్లు, హెల్పర్ల పదవి విరమణ ప్రయోజనాలను పెంచుతూ జీవో జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడి సిబ్బందికి పదవీ విరమణ వయస్సు 65 ఏళ్లు టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను రూ. లక్ష నుంచి రూ.2 లక్షలకు, హెల్పర్లకు రూ.50 వేల నుంచి రూ. లక్షకు పెంచుతూ ఉత్తర్వులు జారీ 60 ఏళ్ల దాటి వీఆర్ఎస్ తీసుకునే టీచర్లకు, హెల్పర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింపు.




# బొల్లారం మున్సిపల్ పరిధిలో శాంతి కమిటీ సమావేశం



బొల్లారం: మే 31 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ ఎం. రవీందర్ రెడ్డి అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా బొల్లారం మున్సిపల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం సాయంత్రం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఎం.రవీందర్ రెడ్డి పలు సూచనలు చేసారు. ఎలాంటి సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పండగ నిర్వహించుకోవాలన్నారు. బక్రీద్ పండుగను శాంతియుతంగా, నిబంధనలకు అనుగుణంగా జరుపుకోవాలని, పండుగను జరుపుకునేటప్పుడు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలను చేయరాదని సూచించారు బక్రీద్ పండుగ సందర్భంగా పూర్తి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బొల్లారం మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి మాట్లాడుతూ పండగలను సామరస్యంగా జరుపుకోవాలన్నారు. మత సామరస్యం లేకుండా అందరు కలిసి మెలిసి చేసుకోవాలని కోరారు. అలాగే హిందూ ముస్లిం భాయ్ భాయ్ అని అన్నారు. ఒకరికొకరు మద్దత్తు తెలుపుకుంటూ పండుగను జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు దశరథ, కృష్ణ రెడ్డి,పోలీస్ సిబ్బంది, బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామల ప్రజలు, కుల మతాలకు సంబంధం లేకుండా అన్ని మతాల ప్రజలు పాల్గొన్నారు.


# రాష్ట్రంలో అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలను ఏర్పాటు చేయడానికి సంబంధించి పూర్తిస్థాయి ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 31

అధికారులను ఆదేశించారు. గోశాలల ఏర్పాటుకు సంబంధించి ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయడమే కాకుండా, నిర్ణీత గడువులోగా నివేదిక రూపొందించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో గోశాలల ఏర్పాటు, నిర్వహణ, సంరక్షణ, అభివృద్ధి వంటి అంశాలపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి గారు ఉన్నతాధికారుల సమావేశంలో సమీక్షించారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణ కోసం పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలు రూపొందించాలని చెప్పారు. గోసంరక్షణ, వాటి నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు జరగాలని, మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు చేయాలని చెప్పారు. గోశాలల ఏర్పాటు కోసం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలని, కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. బంధించినట్టుగా ఇరుకు స్థలాల్లో కాకుండా మేతకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండాలన్నారు. గోశాలల నిర్వహణ, సంరక్షణ విషయంలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను పరిశీలించి పలు మార్పులను సూచించారు. మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్‌ను ఖరారు చేయాలని చెప్పారు.

# యువకునితో మహిళ వివాహేతర సంబంధం కట్టేసి దేహ శుద్ధి చేసిన స్థానికులు



పెద్దపల్లి జిల్లా నివాస్ న్యూస్ మే 31

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లో యువకునితో వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళ మహిళను, యువకుడిని తాడుతో కట్టేసి యువకునికి దేహ శుద్ధి చేసిన స్థానికులు సుల్తానాబాద్ అశోక్ నగర్లో నివాసముండే మౌనిక కు ఫేస్ బుక్ ద్వారా భూపాలపల్లికి చెందిన స్వామితో పరిచయం ఏర్పడింది అది వివాహేతర సంబంధంగా మారింది మౌనిక ఇంట్లో మూడు రోజులుగా స్వామి వుండడంతో స్థానికులు వివాహేతర సంబంధం పెట్టుకున్న ఇద్దరిని తాడుతో కట్టేసి బుద్ధి చెప్పారు ఇద్దరిని పోలీసులకు అప్పగించిన స్థానికులు

# జూన్ 6న అక్కినేని అఖిల్ వివాహం?

## సీఎం రేవంత్ రెడ్డి ని ఆహ్వానించిన నాగార్జున దంపతులు



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 31

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి,ని టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జున ఈరోజు మధ్యాహ్నం మర్యాదపూర్వకంగా కలిశారు. నాగార్జున తో పాటు ఆయన సతీమణి అమల సీఎం నివాసంలో రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నాగార్జున, రేవంత్ రెడ్డి, చాలా సేపు ముచ్చటించుకున్నారు. విషయమేమిటంటే త్వరలోనే నాగార్జున చిన్న కుమారుడు అక్కినేని అఖి ల్, వివాహం జరగనుంది. ఇంకా అధికారికంగా వివా హ తేదీ వెల్లడించనప్పటికీ జూన్ 6న ఈ పెళ్లి వేడుక జరగనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే అఖిల్ వివాహానికి రావాలని సీఎం రేవంత్ రెడ్డి,ని ఆహ్వానించా రు నాగార్జున దంపతులు. ఇప్పుడు ఈ ఫొటో, వీడి యోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. గత ఏడాది నవంబర్ 26న అక్కినేని అఖిల్ నిశ్చితార్థం అట్టహాసంగా జరిగింది. జైనాబ్ రవ్దీతో కలిసి ఉంగ రాలు మార్చుకున్నాడు. . అప్పటినుంచి వీరి పెళ్లి కోసం అక్కినేనిఅభిమా నులు ఎదురుచూస్తున్నా రు. . జూన్ 6న అఖిల్- జైనాబ్ ల వివాహం జరగనున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. నాగ చైతన్య వివాహం లాగానే అఖిల్ వివాహం కూడా అన్నపూర్ణ స్టూడియోస్ వేదికగానే జరగనుంది. ఆ తర్వాత రాజస్థాన్లో గ్రాండ్ గా రిసెప్షన్ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. అఖిల్ పెళ్లి వేడుకకు సం బంధించి ఇప్పటికే పనులు కూడా ప్రారంభమైనట్లు తెలుస్తోంది.

# కేసీ ఆర్ రెండు కళ్లలా బి ఆర్ ఎస్ జాగృతి కవిత



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 31

తన భవిష్యత్ కార్యాచరణపై ఎమ్మెల్సీ కవిత కీలక ప్రకటన చేశారు. కేసీఆర్కు రెండు కళ్లలా బి ఆర్ ఎస్ , జాగృతి పని చేస్తాయని స్పష్టం చేశారు. ఇప్పటికే జాగృతి అనేక సమస్యలపై పోరాడిందని, ఇక నుంచి దాన్ని విస్తృతం చేస్తామని తెలిపారు. 'కేసీఆర్ మీద ఈగ వాలినా ఊరుకోం' అని సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు గోదావరి జలాలను కాపాడాలని, బీసీ బిల్లును ఆమోదించేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు.

# వరంగల్లో ఉగ్ర అనుమానితుల అరెస్ట్?




వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ మే 31

రాష్ట్రంలో పేలుళ్లకు కుట్ర పన్నుతున్నారనే సమాచారంతో ఎన్ఐఏ వరంగల్లో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికై అరెస్టైన విజయనగరానికి చెందిన సిరాజు విచారించగా వరంగల్కు చెందిన పరహన్ తనతో టచ్ ఉన్నట్లుగా చెప్పినట్లు సమాచారం. దీంతో అతడిని అరెస్ట్ చేయగా కాజీపేటకు చెందిన మరో ఇద్దరి పేర్లను పరహన్ వెల్లడించినట్లు సమాచారం. కాగా విచారణలో వీరు ఉగ్ర కుట్రకు ప్రయత్నించలేదని తెలుస్తోంది.

# రైతన్నకు అండగా మోదీ ప్రభుత్వం

## భారతీయ జనతా పార్టీ మాగానూర్ మండలం.

నివాస్ న్యూస్ ప్రతినిధి.



నారాయణపేట జిల్లా. మాగనూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మాగనూరు మండల శాఖ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ కి పాలాభిషేకం నిర్వ హాన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శంకరొల్ల రవికుమార్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్ మాట్లాడుతూ ఈ దేశంలో అధికారం చేపట్టి 12 సంవత్సరాలు గడుస్తున్నా కాలంలో రైతు కోసం మరోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడం సంతోషకరమైన విషయమని చెప్పడం జరిగింది అంతేకాకుండా రైతు లేనిదే రాజ్యం లేదు రైతు బాగుపడతానే దేశం బాగుంటుందని ఒక ప్రధాన ఆశయంతోటి ఈరోజు నరేంద్ర మోడీ రైతులు పండించే వివిధ పంటలకుమన ప్రాంతంలో ఎక్కువ మొత్తంలో పండించే ఒరిసాగు కూడా క్వింటాలకు 2369 రూపాయలు పెంచడం జరిగింది ఈ దేశంలో పెట్టుబడిపై రైతులకు 50 శాతం లాభం ఉండేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. పంటలకు పెట్టుబడి పెట్టుట కోసం రైతులకు వడ్డీ రాయితీలుకై 15,642 కోట్ల నిధులు జమ చేయడం జరిగింది. ఇలాగా అన్నదాతకు మోడీ మద్దతు 14 ఖరీఫ్ పంటలకు ధర పెంపు చేయడం అర్షనీయమని తెలుపుతూ ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కల్లూరి నాగప్ప. జిల్లా నాయకులు ప్రతాపరెడ్డి. మజ్జిగ సురేష్. మక్తల్ మాజీ మండల అధ్యక్షులు చిట్యాల లక్ష్మణ్. మాగనూరు మాజీ మండల అధ్యక్షుడు జి నారాయణ. కృష్ణా మాజీ మండల అధ్యక్షుడు జి శ్రీనివాసులు. మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్. బిజెపి సీనియర్ నాయకులు దండు సాయిబన్న. మాజీ సర్పంచ్ నర్సింలు. డీలర్ వాబయ్య. కోమటి రాము. పెద్దింటి మారుతి. బీజేవైఎం నాయకులు. భరత్ కుమార్. సుమన్.అభి. సురేష్ గౌడ్.మధు. తదితరులు రైతన్నలు పాల్గొనరు

# పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో కాంగ్రెస్ శ్రేణుల ప్రత్యేక పూజలు

## ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరికి అంతా మంచే జరగాలని వేడుకోలు





నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి షాద్ నగర్ టోల్ గేట్ వద్ద కారు స్వల్ప ప్రమాదంకు గురికావడంతో నియోజకవర్గ ప్రజలు, శ్రేయోభిలాషులు, కాంగ్రెస్ శ్రేణులు కలవరపడగా, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నిత్యం కొలిచే భక్తుల కొంగు బంగారం పడమటి ఆంజనేయస్వామి ఆశీస్సులతో ఎలాంటి ఒత్తిడి నైనా అవలీలగా ఎదుర్కొంటారని, ఇక మీదట ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఎమ్మెల్యే తోపాటు ఆయన కుటుంబానికి స్వామి వారి ఆశీస్సులు ఉండాలని మక్తల్ కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు కోరారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే పేరిట ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు ఆకాంక్షించే ఎమ్మెల్యే...వందల సంఖ్యలో ప్రమాదాలకు గురైన వారికి అండగా నిలిచారని, స్వయంగా తన చేతుల మీదుగా క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తీసుకెళ్ళి వైద్యం చేయించిన సంఘటనలు కోకొల్లలు అని గుర్తు చేసుకున్నారు. పడమటి ఆంజనేయస్వామి దీవెనలు ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరికి ఎల్లప్పుడూ ఉంటాయని, అనుక్షణం హనుమంతుడు నీడలాగా ఆయన వెంబడి ఉండి కాపాడాలని వేడుకున్నారు. పూజల్లో పాల్గొన్నవారిలో మాజీ ఉప సర్పంచ్ కట్టా సురేష్ గుప్తా, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్, నేతలు మందుల నరేందర్, కావలి ఆంజనేయులు, కావలి రాజేందర్, బోయ వెంకటేష్, బహదూర్, కల్లూరి గోవర్ధన్, పంచలింగాల నాగేష్, ఆనంద్, బోయ నరసింహ, బ్యాగరి సురేష్, శేఖర్, నరసింహ, శ్రీనివాసులు, వెంకటేష్ , విజయ్ గౌడ, అఫ్రోజ్, ఇతర నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణలో రాజీవ్ యువ వికాసం పథకం ఎందుకు తెస్తున్నారు: ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 31



తెలంగాణ ప్రజల గొంతుక గా తెలంగాణ జాగృతి సంస్థ పని చేసిందని బిఆర్ ఎస్,ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి అధ్యక్షులు కవిత అన్నారు బంజారాహిల్స్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ జాగృతి నూతన కార్యాల యాన్ని ఆవె శనివారం ప్రారంభించారు. అనంతరం ఆవె మీడియా తో మాట్లాడుతూ.. కెసిఆర్, ఆచార్య, జయశంకర్ స్ఫూర్తితో జాగృతి సంస్థ ఏర్పాటు అయిందని ఈ సంస్థను స్థాపించి 18 ఏళ్ళు అయింది, ఇప్పటివరకు అశోక్ నగర్ లో జాగృతి కార్యాలయం ఉండేది ఇప్పుడు బంజారా హిల్స్ కు మార్చాం... ఇకపై ఇక్కడి నుంచే సంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తా మని,అన్నారు. ఇన్నేళ్ల ప్రయాణంలో ఎందరో పెద్దలు ఆశీస్సులు అందించారు. మేము చేసిన ఉద్యమాల వల్ల చాలా జీవోలు వచ్చాయి గత పదేళ్ల కేసీఆర్ పాలనకు ఇప్పటి కాంగ్రెస్ పాలనకు ఎంతో తేడా ఉందన్నారు. జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ఎందుకు తెస్తున్నారు రాజీవ్ గాంధీకి తెలంగాణకు ఏం సంబంధం తెలంగాణ యువ వికాసం అని ఉండాలి కానీ రాజీవ్ యువ వికాసం అని ఉండ కూడ ఉండకూడదన్నారు. కాగా కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు పలువురి దృష్టిని ఆకర్షించాయి. ఈ ఫ్లెక్సీలపై తెలంగాణ సిద్ధాం తకర్త ప్రొఫెసర్ జయశంకర్, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మరియు ఎమ్మెల్సీ కవిత చిత్రపటాలు మాత్రమే కనిపించాయి. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇతర ముఖ్య నేతల ఫొటోలు ఎక్కడా లేకపోవడం గమనార్హం. గత కొంతకాలంగా ఎమ్మెల్సీ కవిత త్వరలో సొంతంగా ఒక రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నారని, ఆ పార్టీ జెండా పాలపిట్ట రంగులో ఉండనుందనే ప్రచారం తెలంగాణ రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. ఈ ప్రచారానికి బలం చేకూర్చే విధంగా, నేటి తెలంగాణ జాగృతి కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కవిత పాలపిట్ట రంగు చీర ధరించి హాజరుకావడం గమనార్హం. అయితే కొత్త పార్టీ ప్రచారాన్ని కవిత ఇదివరకే ఖండించారు. తెలంగాణ జాగృతి బ్యానర్‌లో ఆచార్య జయశంకర్, కేసీఆర్, కవిత ఫొటోలను పెట్టారు. కొత్త కార్యాలయంలో బి.ఆర్. అంబేడ్కర్, ఆచార్య జయశంకర్, తెలంగాణ తల్లి, జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలతో పాటు అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేశారు.

# శిక్షణా తరగతులు వాయిదా వేయాలి

కడప నివాస్ న్యూస్ ప్రతినిధి :సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించే ఉపాధ్యాయ శిక్షణా తరగతులను వాయిదా వేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు తెలిపారు. శనివారం యుటిఎఫ్ భవన్‌లో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉపా ధ్యాయ బదిలీల నేపథ్యంలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు నిర్వహిచబోయే శిక్షణా తరగ తులను వాయిదా వేయాలని కోరారు. రోజుకొక రూపంలో ఉపాధ్యాయ బదిలీలు గందరగోళ




పరిస్థితుల మధ్య ఉపాధ్యాయులను అయోమ యానికి గురి చేస్తూ ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో శిక్షణా తరగతుల కేఓసం ఉపాధ్యా యులను హాజరు కావాలంటూ ఆదేశాలు జారీ చేయడం సబబు కాదని తెలిపారు. ఇది పూర్తిగా ఉధ్యాయులను ఇబ్బందులకు గురి చేసే విధంగా ఉందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే బదిలీలు ముగిసేంతవరకు శిక్షణా తరగతులు, ఆడిట్ నిర్వ హణ వాయిదా వేయాలని కోరారు. లేని పక్షంలో వాటిని బహిష్కరిస్తామని చెప్పారు.

# విస్తృత ఉద్యోగావకాశాలను యువత అందిపుచ్చుకోవాలి: జీవీ

వినుకొండ :నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేటురంగంలోకి లభిస్తున్న విస్తృత ఉద్యోగ అవకాశాల్ని యువత అందిపుచ్చుకోవాలని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. కేవలం రూ.1200 జీతంతో సేల్స్ రిప్రజెంటేటివ్‌గా ప్రారంభించి ఎదిగిన తన జీవిత ప్రస్థానమే అందుకు నిదర్శనమన్నారు. పల్నాడు జిల్లా వినుకొండలో శనివారం ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహించగా 28 కంపెనీలు ఎంపికలు చేపట్టాయి. 1666 మంది హాజరు కాగా 521 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ఎంచుకున్న ఉద్యోగాల్లో కష్టపడి పనిచేస్తే సాఫ్ట్‌వేర్‌ను మించిన జీతాలు కూడా సాధించే అవకాశాలు ఉంటాయన్నారు. తమ కంపెనీల్లోనే మార్కెటింగ్ విభాగంలో నెలకు రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకు జీతాలు తీసుకుంటున్న ఉద్యోగులు ఉన్నారని చెప్పారు. మార్కెటింగ్ రంగంలో విస్తృత అవకాశాలు ఉంటాయని, నేడు ప్రపంచంలో కంపెనీలకు సీఈవోలుగా ఉన్నవారిలో 65 శాతం మంది ఈ విభాగం నుంచే వచ్చారన్నారు.

# సర్కార్ బడుల్లో ఉపాధ్యాయుల తాత్కాలిక సర్దుబాటు!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 31**




ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో మిగులు టీచర్లను అవసరమైన స్కూళ్లకు సర్దుబాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. స్కూల్లో విద్యార్థుల నమోదు సబ్జెక్టుల వారిగా అవసరాలను విశ్లేషించి ఉపాధ్యాయులను జిల్లా పరిధిలోనే సర్దుబాటు చేయడానికి జిల్లా కలెక్టర్లకు అధికారాలు ఇస్తూ విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, ఉత్తర్వులు జారీచేశారు. సర్దుబాట్లు పూర్తిగా తాత్కాలికమైనవేనని, బదిలీలుగా పరిగణించబోరని పేర్కొ న్నారు. టీచర్ల జీతాలు వారి పాత స్టేషన్ నుండే చెల్లిస్తారని స్పష్టంచేశారు. సర్దుబాటు చేసిన టీచర్లు జూన్ 13లోగా కొత్త పాఠశాలలో రిపోర్టు చేసి విధులను ప్రారంభించాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు సర్దుబాటు చేసిన టీచర్ల వివరాలను జూన్ 30లోగా డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌కు సమర్పించాలని తెలిపారు. మిగులు టీచర్లను గుర్తించే టప్పుడు సీనియారిటీని గుర్తించాలని సూచించారు. గిరిజన ప్రాంత టీచర్లను సాధారణ ప్రాంతాలకు సర్దుబాటు చేయొద్దని సూచించారు. ప్రభుత్వ స్కూళ్లలో ఉపా ధ్యాయ, విద్యార్థి నిష్పత్తి 1:17గా ఉన్నప్పటికీ, పాఠశాలల వారీగా చూస్తే అసమానతలు ఉ న్నాయని గుర్తిం చారు. ఈ సమస్య ను పరిష్కరించడానికి ఈ ప్రమాణాలను అనుసరిం చాలని ఆదేశించారు. 1)ప్రాథమిక లేదా అప్పర్ ప్రైమరీ విభాగాల్లో 1 నుంచి 10 మంది విద్యార్థులకు ఒక టీచర్, 11 నుంచి 60 మంది విద్యార్థులకు ఇద్దరు, 61 నుంచి 90 మంది విద్యార్థులకు ముగ్గురు, 91 నుంచి120 మంది విద్యార్థులకు నలుగురు, 121 నుంచి 150 మంది విద్యార్థులకు ఐదుగురు, 151 నుంచి 200 మంది విద్యార్థులకు ఆరుగురు, 200 మంది విద్యార్థుల తర్వాత ప్రతి 40 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉండాలని సూచించారు. అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో (6వ, 7వ, 8వ తరగతులు) 1 నుంచి 20 మంది విద్యార్థులకు ఇద్దరు సబ్జెక్టు టీచర్లు అందులో ఒకరు లాంగ్వేజ్, మరొకరు నాన్ లాంగ్వేజ్ టీచర్లు ఉండాలి. 21 కంటే ఎక్కువ మంది విద్యార్థులకు నలుగురు సబ్జెక్టు టీచర్లు ఉండాలని తెలిపారు.

## మొదటి పేజీ తరువాయి

# జూన్ 2 విడుదల రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వరుసగా కొత్త స్కీంలు, ప్రోగ్రాంలు ప్రారంభం

కోట్ల సబ్సిడీని అక్టోబర్ 2 నాటికి లబ్ధిదారులకు అందజేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా వచ్చే నెల మొదటి వారంలో ఇందిరమ్మ ఇండ్లను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని డిసైడ్ అయ్యారు. ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు కింద పూర్తిచేసిన ఇండ్లకు ప్రారంభోత్సవాలు చేయనున్నారు. జరుగుతున్న పనులను బట్టి ప్రభుత్వం కూడా ఇందిరమ్మ లబ్ధిదారులకు విడతల వారీగా నిధులు రిలీజ్ చేస్తూ వస్తోంది. వారిలో కొందరు జూన్ మొదటి వారంలోనే గృహ ప్రవేశం చేయనున్నారు.

రైతు భరోసా నిధుల చెల్లింపు

వానాకాలం పంట సీజన్ ప్రారంభం కావడంతో రైతు భరోసా పథకం కింద పెండింగ్‌లో ఉన్న నిధులను జూన్లోనే చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వాస్తవానికి మేలోనే పూర్తిగా చెల్లించాలని అనుకున్నప్పటికీ ఆర్థిక పరిస్థితులు అనుకూలించలేదని చెప్తున్నారు. దీంతో జూన్ మొదటి వారంలోనే పెట్టుబడి సాయం ప్రారంభించాలని ఇప్పటికే అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

కొత్త జీపీవోలు, ఉద్యోగుల డిమాండ్లపై ప్రకటన

గ్రామ స్థాయిలో పరిపాలనను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఆఫీసర్ (జీపీవో) పోస్టులను భర్తీ చేస్తోంది. దాదాపు 3,500 మందిని జూన్ 2న రెవెన్యూ శాఖలోకి తీసుకుంటూ రీఅపాయింట్మెంట్ లెటర్లు అందజేయనున్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలిక డిమాండ్లపైనా ప్రభుత్వం ప్రకటన చేయనున్నట్లు సీఎంవో వర్గాలు చెప్తున్నాయి. ఇందు కోసం ఇప్పటికే రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ కేబినెట్ సబ్ కమిటీకి రిపోర్ట్ ఇవ్వనుంది.

మరోవైపు భూ సమస్యల పరిష్కారం, రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన లక్ష్యంగా ప్రభుత్వం జూన్ 3 నుంచి రెవెన్యూ సదస్సులను ప్రారంభించనుంది.

ఇప్పటికే పైలెట్మండలాల్లో నిర్వహిస్తున్న సదస్సులకు మంచి స్పందన వస్తోంది. కోర్టు వివాదాల్లో ఉన్న సాదా బైనామాలకు తప్ప మిగిలిన సమస్యల పరిష్కారానికి యంత్రాంగం సిద్ధమవుతోంది. వేల సంఖ్యలో అప్లికేషన్లు రావడంతో వాటి పరిష్కారానికి ఎక్కువ టైమ్ పట్టే చాన్స్ ఉన్నప్పటికీ పరిష్కారమైతే రైతులకు రిలీఫ్ దొరకనుంది.

# జులైలో పంచాయతీ ఎన్నికలు పది రోజుల గ్యాప్?లోనే ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 31**




ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న పంచాయతీ ఎన్నికల నగారా మోగనుంది. సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అందులో భాగంగా జులై నెలలో పంచాయతీ ఎన్నికల నిర్వహించేందుకు రంగం సిద్ధం చేసింది ప్రభుత్వం.

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు జూన్ నెలాఖరున ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనుంది ప్రభుత్వం. ముందుగా ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించి.. తరువాత సర్పంచ్ ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలు పార్టీ సింబల్ తో ఉంటాయి కాబట్టి.. ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఆ తర్వాత పది రోజుల గ్యాప్ లోనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించేందుకు రంగం సిద్ధం చేస్తోంది.

గ్రామ పంచాయతీల పాలకవర్గాల గడువు గతేడాది ఫిబ్రవరిలోనే ముగియగా.. దాదాపు ఏడాదిన్నరగా ఎన్నికలు జరగకపోవడంతో కేంద్రం నుంచి వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1,600 కోట్లకు పైగా ఆగిపోయాయి. పాలకవర్గాలు ఎన్నికైతేనే ఈ నిధులు వస్తాయి. ఇక మండల పరిషత్, జిల్లా పరిషత్ పాలకవర్గాల గడువు నిరుడు జులై మొదటి వారంలో.. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల గడువు గత నెలలోనే ముగిశాయి.

వీటికి కూడా ఫైనాన్స్ కమిషన్ నిధులు ఆగిపోయాయి. ప్రస్తుతం అన్నిచోట్లా ఇన్చార్జ్?ల పాలన నడుస్తున్నది. ఒక అధికారి ఐదారు పంచాయతీలు, మండలాలు లేదా మున్సి పాలిటీలను పర్యవేక్షిస్తుండటంతో అభివృద్ధి పనులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాగా, కాంగ్రెస్ పార్టీ పదేండ్ల తర్వాత అధికారంలోకి రావడంతో గ్రామాల్లోని పార్టీ కార్యకర్తలు స్థానిక పదవులపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.

ముఖ్యంగా సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ లాంటి పదవులు దక్కితే పార్టీ మరింత బలపడుతుందని కాంగ్రె స్ పెద్దలు భావిస్తున్నారు. ఈ పరిస్థితులన్నింటి నేపథ్యంలో.. జూన్ చివరి వారంలో లేదా జులై మొదటి వారం నుంచి స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తున్నది.

పార్టీ పరంగానే 42% రిజర్వేషన్లు

వాస్తవానికి పంచాయతీ ఎన్నికలను గతేడాదే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. కానీ, అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించింది. ఇందుకోసం సమగ్ర కుల గణన సర్వే చేపట్టింది. అనంతరం బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టి, ఆమోదించింది.

ఇందుకు సంబంధించిన రెండు బీసీ బిల్లులు రాష్ట్రపతి దగ్గర పెండింగ్లో ఉన్నాయి. ఇటీవల కేంద్ర కేబినెట్ కూడా దేశవ్యాప్తంగా జన గణనతో పాటు కుల గణన చేసేందుకు అంగీకరించింది. ఇది పూర్తయ్యేందుకు మరో ఏడాదిన్నర సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో రాష్ట్రం చేసిన కుల గణన వివరాల ఆధారంగా పంపిన స్థానిక బీసీ రిజర్వేషన్ల బిల్లులను రాష్ట్రపతి ఆమోదిస్తారా? లేదా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

ఇందుకు చాలా సమయం పట్టే అవకాశం ఉండడంతోఈసారి పార్టీ పరంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు తెలిసింది. దీంతో తప్పని పరిస్థితుల్లో ఇతర పార్టీలు కూడా బీసీలకు అంతే మొత్తంలో రిజర్వేషన్లు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని.. దీంతోనైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినట్లు అవుతుందని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి.

# జూన్ 6 నుంచి మెగా డీఎస్సీ పరీక్షలు

**అమరావతి నిమోస్ న్యూస్ మే 31**



ఆంధ్రప్రదేశ్‌లో మెగా డీఎస్సీ పరీక్షలకు షెడ్యూలు విడుదలైంది, ప్రభుత్వం.. దీనికోసం మెగా డీఎస్సీ పరీక్షలకు షెడ్యూల్ విడుదల చేసింది.. ఆ షెడ్యూల్ ప్రకారం.. జూన్ 6వ తేదీ నుంచి 30వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఏపీ విద్యాశాఖ ఏర్పాట్లలో నిమగ్నమైంది.. కాగా, ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించింది.. ఏపీకి చెందిన వారితోపాటు ఇతర రాష్ట్రాల అభ్యర్థులు కూడా కలిపి మొత్తం 3,35,401 మంది ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారు.. దీంతో ఏపీతో పాటు పొరు గురాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశాల్లోనూ పరీక్ష కేంద్రా లను ఏర్పాటు చేయబోతు న్నారు..ఇక, జూన్ 6వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరగనున్న మెగా డీఎస్సీ పరీక్షల్లో.. ప్రతిరోజు రెండు సెషన్లలో డీఎస్సీ నిర్వహించనున్నారు.. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్ జరగనుండగా.. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండో సెషన్ నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది.. అయితే, ఈ పరీక్షలు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) ద్వారా నిర్వహించబోతోంది.

# తప్పు చేశానునన్ను క్షమించండి ..తిరుమల శ్రీవారి దర్శనానంతరం భక్తుడి క్షమాపణ

**తిరుమల నివాస్ న్యూస్ మే 31**




నిన్న అర్ధరాత్రి తిరుమల క్యూ లైన్లో భక్తుల ఆందోళన జ్వరంతో ఉండటం వల్ల ఫ్రస్టేషన్ కు గురయ్యానన్న భక్తుడు టీటీడీ ఛైర్మన్ కు క్షమాపణ చెబుతున్నానన్న భక్తుడు కలియుగ దైవం శ్రీవేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకునేందుకు ప్రతి రోజు వేలాది మంది భక్తులు తిరుమలకు వస్తుంటారు. ప్రస్తుతం వేసవి సెలవులు ఉండటంతో భక్తుల రద్దీ మరింత పెరిగింది. దీంతో భక్తులు క్యూ లైన్లలో గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో నిన్న అర్ధరాత్రి క్యూలైన్లలో ఉన్న భక్తులు ఆగ్రహావేశాలకు లోనయ్యారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు డౌన్ డౌన్, టీటీడీ ఈవో శ్యామలరావు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. క్యూ లైన్లలో నిల్చున్న భక్తులకు కనీస సౌకర్యాలు లేవంటూ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పసి పిల్లలు, మహిళలకు కనీస సౌకర్యాలు కూడా లేవని విమర్శించారు. దీనికి సంబంధించి వీడియో వైరల్ అయింది. అయితే క్యూలైన్లో టీటీడీ ఛైర్మన్, ఈవోకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, పక్కనున్న భక్తుల చేత నినాదాలు చేయించిన సదరు భక్తుడు తన వైఖరి పట్ల విచారం వ్యక్తం చేశాడు. ఓ మీడియా ఛానల్ తో ఆయన మాట్లాడుతూ... తనకు జ్వరంగా ఉందని, క్యూలైన్లో భక్తులకు అందించిన సాంబార్ రైస్ తినలేకపోయానని... పాలు ఇవ్వాలని అడిగానని చెప్పాడు. అప్పటికే చాలా గంటల సేపు క్యూ లైన్లో ఉండటం, జ్వరంగా ఉండటం వల్ల ఫ్రస్టేషన్ కు గురయ్యానని తెలిపారు. ఆ తర్వాత టీటీడీ సిబ్బంది తమకు పాలు కూడా అందించారని చెప్పారు. ఈ రోజు లక్షకు పైగా భక్తులు స్వామిని దర్శించుకున్నారని తెలిసిందని... పవిత్రమైన ఆలయంలో తాను అలా ప్రవర్తించడం సరికాదని అన్నారు. టీడీడీ ఛైర్మన్ గారికి క్షమాపణ చెబుతున్నానని తెలిపారు. గతంలో తాను ఎప్పుడూ ఇలా ప్రవర్తించలేదని... ఫ్రస్టేషన్ లోనే అలా చేశానని అన్నారు.

# భారత్ బంద్‌కు మావోయిస్టుల పిలుపు



**హైదరాబాద్, నివాస్ న్యూస్ మే 31**

మావోయిస్టులు జూన్ 10వ తేదీన భారత్ బంద్‌కు పిలుపునిచ్చారు. 27 మంది మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌కు నిరసనగా ఈ బంద్ చేపట్టనున్నట్లు తెలిపారు. జూన్ 11వ తేదీ నుంచి ఆగస్టు 3వ తేదీ వరకు అమరుల స్మారక సభలు నిర్వహిస్తున్నట్లు మావోయిస్టు కేంద్ర కమిటీ ప్రకటించింది. 2024 నుంచి ఇప్పటి వరకు 540 మంది మావోయిస్టులు మృతి చెందారని వెల్లడించింది. శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించినా కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ఎందుకు ఆపడం లేదని మావోయిస్టులు ప్రశ్నించారు. 2 నెలలుగా తాము సంయమనం పాటించామని చెప్పుకొచ్చారు. కేంద్ర, రాష్ట్రాల ఫాసిస్ట్ వైఖరికి నిరసనగా బంద్ పాటిస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు మావోయిస్టు కేంద్రకమిటీ అధికార ప్రతినిధి అభయ్ ఈ లేఖను విడుదల చేశారు.

కాగా, ఈనెల (మే) 21వ తేదీన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లాలో మావోయిస్టుల ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్‌లో 28 మంది చనిపోయారు. వారిలో మావోయిస్టు కీలక నేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు కూడా ఉన్నారు. ఆయన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందడంతో మావోయిస్టుల ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. పక్కా సమాచారంతోనే మాఢ్ ప్రాంతాన్ని పోలీసుల భద్రతా బలగాలు చుట్టుముట్టాయని మావోలు భావిస్తున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌కు నిరసనగానే మావోయిస్టు కేంద్ర కమిటీ భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది.

# ముగిసిన నందిగం సురేష్ పోలీసు కస్టడీ

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

మంగళగిరి (గుంటూరు జిల్లా) : వైసిపి నేత, బాపట్ల మాజీ ఎంపి నందిగం సురేష్ మూడు రోజుల పోలీసు కస్టడీ శనివారంతో ముగిసింది. ఈ నెల 17న ఉ ద్దండ రాయునిపాలెం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త ఇసుకపల్లి రాజుపై దాడి కేసులో నందిగం సురేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఆయనను కోర్టులో హాజర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు. రిమాండ్‌లో ఉ న్న సురేష్‌ను పోలీసులు విచారణ నిమిత్తం మూడురోజులపాటు కస్టడీకి తీసుకున్నారు. గత బుధవారం సురేష్‌ను తుళ్లూరు పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. మూడో రోజైన శుక్రవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు తుళ్లూరు సిఐ విచారించారు.

# మన యాదగిరి గుట్ట కు హైదరాబాద్ నుండి ఎం ఎం టి ఎస్ రైలు వేద్దాం మోడీ




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 31**

రాష్ట్ర వాటా కు ంగా కేంద్రం కూడా డబ్బులు ఇస్తాం అని 10 ఏళ్ల కింద మోదీ బీజేపీ ప్రభుత్వం చెప్తే, 10 ఏళ్ళు పాలించిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం కానీ,, సంవత్సర న్నర అయిన స్కాం గ్రెస్ ప్రభుత్వం గాని రాష్ట్ర ప్రభుత్వ వాటాగా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు ఇక ఎదురు చూసి చూసి తెలంగాణా మీద ప్రేమ తో మన ప్రజల కోసం రాష్ట్ర వాటా లేకుండానే పూర్తి 400 కోట్లు కేంద్రమే భరిస్తూ ఈ ఎం ఎం టి ఎస్ ప్రాజెక్ట్ పూర్తి చేసి ప్రజలకు/ భక్తులకు అందించనుంది.. ఎన్ని చేసిన కూడా తిడుతూనే ఉన్నారు కదరా. కుటుంబ పార్టీ ల బానిసల్లారా 11 సంవత్సరాల ల్లో 11 రూపాలను కూడా మోడీ ప్రభుత్వం ఇవ్వలేదు అన్న కచరా ది నోరా లేదా పెంటకుప్పా " తెలంగాణా లో జాతీయ రహదారుల కోసమే ఈ 11 సంవత్సరాల ల్లో 140,000 కోట్లు కేంద్రం ఖర్చు చేసింది. మొత్తంగా మోడీ ప్రభుత్వం ఈ 11 సంవత్సరాల ల్లో 11 లక్షల కోట్లు తెలంగాణా లో ' ఖర్చు పెరగడం నిధులు ' ఇవ్వడం జరిగింది.

# పాకిస్థాన్‌తో కాల్పుల విరమణపై ట్రంప్ ఎలా ట్వీట్ చేశారు ప్రధాని మోదీపై మంత్రి ఉత్తమ్ ప్రశ్నల వర్షం



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 31 ఢిల్లీ చైనా , పాకిస్థాన్‌తో ముప్పు నేపథ్యంలో భారత్ భద్రతను పటిష్టం చేయాలని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత ఎయిర్‌ఫోర్స్ విజయాలపై తాము గర్విస్తున్నామని కొనియాడారు. మన సైనికులు అద్భుతమైన ఆపరేషన్ నిర్వహించారని, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారని ప్రశంసించారు. ఇవాళ(శనివారం) ఢిల్లీ వేదికగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. యుద్ధంలో రాఫెల్ యుద్ధ విమానాలు కూలిపోయాయా.. అనే ప్రశ్నకు భారత విదేశాంగ శాఖ మంత్రి సరైన సమాధానం చెప్పలేదని అన్నారు. ఆపరేషన్‌లో రాఫెల్ యుద్ధ విమానం కూలిపోయిందని సీడీఎస్ అనిల్ చౌహాన్ మాత్రం స్పష్టం చేశారని తెలిపారు. భారత ప్రభుత్వం ఇకనైనా దీన్ని నిరాకరించడం మానుకోవాలని.. ఇదే విషయాన్ని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ మొదటి నుంచి అడుగుతున్నారని గుర్తుచేశారు మంత్రి ఉ త్తమ్ కుమార్ రెడ్డి. కాల్పుల విరమణ గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎలా ట్వీట్ చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఫైటర్ విమానాలు, ఆయుధాలను అందించడంలో ఆలస్యం అవుతుందని ఎయిర్ చీఫ్ మార్షల్ చెప్పడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. బూమ్‌బర్గ్ ఛానెల్‌లో భారత సీడీఎస్ ఈ విషయాన్ని వెల్లడించారని గుర్తుచేశారు. 42 ఫైటర్ విమానాలు మంజూరైతే... మన వద్ద కేవలం 31 యుద్ధ విమానాలు మాత్రమే ఉన్నాయని చెప్పుకొచ్చారు. తేలికపాటి యుద్ధ విమానాలను సప్లై చేయడంలో హెచ్ఏఎల్ ఆలస్యం చేస్తోందని.. అత్యవసరంగా ఈ సమస్యను పరిష్కరించాలని అన్నా రు. ఆపరేషన్, ఆర్ అండ్‌డీ విభాగాల్లోకి బెస్ట్ బ్రెయిన్స్ రావడం లేదని.. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం పారదర్శకత పాటించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు.

## ఘనంగా జక్క వెంకన్న వర్ధంతి.



కావలి, నివాస్ న్యూస్ ప్రతినిధి అమరజీవి కామ్రేడ్ జక్క వెంకన్న 7వ వర్ధంతి సందర్భంగా స్థానిక శివరామ సుబ్బయ్య భవనం సిపిఎం పార్టీ కార్యాలయంలో గురువారం సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వి మల్లికార్జున్ రావు, ఎస్ వెంకయ్య , జక్క వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ నెల్లూరు జిల్లా మార్క్సిస్ట్ పార్టీ నిర్మాత బడుగు ,బలహీన, వర్గాల ఆశాజ్యోతి, ఎంతోమంది పేదలకు భూములు పంచి, ఇళ్ల నిర్మాణాలు చేపట్టి పేదల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన మహానీయుడు జక్క వెంకన్న లేని లోటు పేద ప్రజలకు మార్సిస్టు పార్టీకి తీరని లోటని అన్నారు. దామరమడుగు గ్రామంలో జన్మించి మార్సిస్టు పార్టీ నిర్మాణం కొరకు వ్యవసాయ కార్మిక సంఘం పెట్టి వ్యవసాయ కూలీల కొరకు ఎంతో కృషి చేశారని అంతేకాకుండా రెండుసార్లు అల్లూరు శాసనసభ్యునిగా గెలిచి ప్రజా సమస్యలపై అసెంబ్లీలో తన గళాన్ని వినిపించేవాడని సమస్యల పరిష్కారం కొరకు ప్రజా ఆందోళన చేపట్టి జిల్లా ప్రజలకు త్రాగునీరు ,సాగునీటి కొరకు ఎంతో కృషి చేశారని అన్నారు. మార్సిస్టు పార్టీ ని ముందుకు తీసుకుపోవడమే వెంకన్న ఆశయమని అందుకు ప్రజా పోరాటాలను ముందుకు నడపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎస్ వెంకయ్య, బి కిష్టయ్య, మేడ వెంకటేశ్వర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు మౌలిక సదుపాయాల కల్పించాలి

**రెండు పూటలా మస్తరు రద్దు చేయాలి**
**సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలి**
**రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలి**
**బకాయివేతనాలు తక్షణమే విడుదల చేయాలి**



నివాస్ న్యూస్ ప్రతినిధి :ముమ్మిడివరం మండలం కొత్తలంక గ్రామంలో ఉపాధి పనులు వద్ద వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పి. శివ జి దైవవాణి పి అలేఖ్యా తదితరులు ఉపాది కూలీల సమస్యలు అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు గతంలో అనేక మౌలిక సదుపాయాలు కల్పించే వారిని టెంట్ల్ గాని మెడికల్ కిట్లు మంచినీరు మజ్జిగ ఇచ్చేవారని, మేట్లకు ప్రోత్సాహం ఐదు రూపాయలు ఇచ్చేవారని అన్నారు. గతంలో ఒక్కపూట పని చేయించేవారని కానీ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొత్తం మౌలాక సదుపాయాలని రద్దు చేశారని ,ఒక్క పూట పని రెండు పూటలా మస్తరువేయాలని నిబంధన పెట్టారని, దీనికి మూలం ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసి ఎత్తివేయడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు దేశంలో మొత్తం జాబ్ కార్డు ఉన్నవారికి పని కల్పించాలంటే 2,50,000 కోట్ల రూపాయలు నిధులు బడ్జెట్లో మంజూరు చేయాలని కానీ 80 వేల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారని ఇప్పటికే 25 వేల కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని మన జిల్లాలో 55కోట్లరూపాలు పైబడి బకాయిలు ఉన్నాయని వాపోయారు. ఉపాదిహామీ చట్టాన్ని కూలీలు విసిగిపోయేటట్టు చేయించి ఎత్తివేయడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కాబట్టి కూలీలు అంతా పోరాడి ఉపాది చట్టాని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

సంవత్సరానికి 200 రోజులు పని దినాలు సాధించాలని రోజుకూలీ 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో మేట్లు నాగలక్ష్మి,మాల మానస,సువర్ణ కూలీలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## టిడిపి జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలిపిన జాస్తి



అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధిముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులుగా మహానాడులో 12 వ సారి వరసగా ఎన్నికైన సందర్భంగా అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు మరియు అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మహానాడు వేదిక పైన ముఖ్యమంత్రి చంద్రబాబుకు హృదయపూర్వక శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులుగా వరుసగా ఎన్నికగావటం ఒక చరిత్ర అన్నారు ఎన్టీ రామారావు తరువాత తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసే దిశగా చంద్రబాబు తన ముద్రను వేశారన్నారు అనేక సంస్కరణలకు నాంది పలికారు అన్నారు యువ నాయకులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా డిక్లేర్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు

## ఆల్విన్ కాలనీ డివిజన్ నుండి జైహింద్ సభకు తరలివెళ్లిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



శేరిలింగంపల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి ఆపరేషన్ సిందూర్ ను రాజకీయంగా వాడుకుంటున్న బీజేపీని ఎండగట్టడం, భారత్-పాకిస్థాన్ కాల్పుల విరమణ పై ట్రంప్ వ్యాఖ్యలకు మౌనంగా ఉన్న ప్రధాని మోడీ తీరును విమర్శించడం, సైనికులకు సంఘీభావం తెలపడమే లక్ష్యంగా ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు బాచుపల్లి రోడ్డులో నిర్వహిస్తూ ముఖ్యఅతిధిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, జైహింద్ యాత్ర సభ కార్యక్రమానికి 124 ఆల్విన్ కాలనీ డివిజన్ తరపునుండి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నారా చంద్రబాబు నాయుడు కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి తెలుగుదేశం దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సంతోషకరమైన సందర్భంగా మాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు. గత 30 ఏళ్లుగా ప్రతి కష్టాన్నీ ఓ అవకాశంగా మలచుకున్న నాయకుడు చంద్రబాబు గారు. ప్రభుత్వంలో ఉన్నా, లేకున్నా ం ప్రజల కోసం నిరంతరం పనిచేసిన, పార్టీని బలోపేతం చేసిన ప్రజానాయకుడు. పట్టుదల, దూరదృష్టి, ప్రజలపై ప్రేమ ఇవన్నీ కలిసిన వ్యక్తిత్వం ఆయనది. తెలుగుదేశం పార్టీకి ఒక నూతన దిశ, ఒక స్పష్టమైన దారి చూపిన ఆయన ప్రయాణం పార్టీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఎప్పటికప్పుడు పార్టీని బలోపేతం చేస్తూ, ప్రజల దగ్గరికి తీసుకెళ్తూ, రాజకీయాన్ని ఒక సామాజిక బాధ్యతగా మార్చిన నాయకుడిగా చంద్రబాబు నిలిచారు. మూడు దశాబ్దాల ప్రయాణం ఒక నాయకుడి విజయగాథ కాదు, అది తెలుగు ప్రజల ఆశల, ఆకాంక్షల ప్రతిబింబం చంద్రబాబు పాలన.

## ఆర్ రామారావు కి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన పరీక్షభవం ఉద్యోగులు



వర్సిటీ నివాస్ న్యూస్ ప్రతినిధి ఆచార్య నాగార్జున వర్సిటీలో గురువారం అటెండర్ ఆర్ రామారావు పదవి విరమణ కార్యక్రమాని పరీక్ష భవనం ఉన్నత అధికారులు మరియు సహా ఉద్యోగులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరీక్షభవనం కంట్రోమర్ ఆఫ్ ఎక్జ్మనే షన్ అధికారి ఆలపాటి శివప్రసాద్ మాట్లాడుతూ ఒక ఆత్మీయుడుగా ,వివాదరహితుడుగా తనకు కేటాయించిన పని విధులను నిబద్ధతతో తనదైన ముద్ర వేసుకుని ఈ నెలలో పదవీవిరమణ రామారావు చేయడం ఎంతో బాధ కారణమన్నారు. ఎంతో మంది ఉద్యోగులు వస్తూ ఉంటారు పోతూ ఉంటారు కానీ రామారావు లాంటి ఉద్యోగి దొరకటం అదృష్టం అన్నారు. అనంతరం నూడల్ ఆఫీసర్ ఆర్ ప్రకాష్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు అనుకోని అతిథి అని విద్యార్థులకు ఏ కాలేజి నుండి అయిన సర్టిఫికెట్స్ కోసం వస్తే విద్యార్థులకు అండగా ఉండే వాడన్నారు. విద్యార్థుల పక్షాన ఒక నాయకుడులా ఉండే వాడని విద్యార్థుల సమస్య పరిష్కరానికై నిత్యం శ్రమిస్తూనే ఉండేవాడన్నారు. . బి ఎస్సి సెక్షన్ అసిటెంట్ రిజిస్టర్ కావూరి శ్రీనివాసు మాట్లాడుతూ ఉద్యోగుల జీవితంలో పదవి విరమణ ఎంత బాధాకరమని సౌమ్యుడు సహనం కలిగిన వ్యక్తి మన రామారావు అని అన్నారు. 43 సంవత్సరాలు వర్సిటీకి సేవలు అందించి ఒక పక్క ఆనందం గా ఉన్న బాధ కూడా ఉన్నదన్నారు . ఈ కార్యక్రమంలో అడిషనల్ కంట్రోలర్ ఏ వెంకటేశ్వరరావు ,వై రాధాకృష్ణ , అసిటెంట్ రిజిస్టర్ బి శ్రీనివాసు,అసిటెంట్ రిజిస్టర్, రిజిస్టర్, యన్ తాతయ్యా , అసిటెంట్ రిజిస్టర్ కాసయ్య , అసిటెంట్ రిజిస్టర్ టి జయ ప్రసాద్ ,సీనియర్ అసిస్టెంట్ కె కోటేశ్వరరావు, వికాస కార్యవర్గం సభ్యులు శశిధర్ , టి వెంకటేష్,పరీక్ష భవనం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సులు లేక ప్రయాణికుల ఇక్కట్లు

అనంతపురం నివాస్ న్యూస్ ప్రతినిధి కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి తాలూకాలోని ఆర్ టిసి బస్సులు తరలి వెళ్లడంతో గురువారం ఉదయం నుండి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం 6గంటల నుండి సాయంత్రం వరకు ప్రయాణికులు రోడ్డు పై వేచి వున్నారు. యల్లనూరు మండలం అయి ఉండి కూడ కనీసం ఒక బస్సు సర్వీస్ ను ఏర్పాటు చేయలేక పోవడం అటు అధికారులపై ఇటు ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు వినిపి స్తున్నాయి. తాడిపత్రి వయా యల్లనూరు, సింహాద్రిపురం వరకు ఇదే పరిస్థితి నెలకొంది. ఏ వాహనం వస్తే ఆ వాహనాన్ని ఆపే ప్రయత్నం చేశారు. అయినాప్రయాణీకులు వారి గమ్యాన్ని చేరుకోలేక నానా అవస్థలు పడ్డారు.

## అభివృద్ధి లేని నగర వనాలు





కావలి,నివాస్ న్యూస్ ప్రతినిధి కావలి నియోజకవర్గంలో కావలి పట్టణంలో మరియు బోగోలు మండలం ముంగమూరు తోటల వద్ద కేంద్ర ప్రభుత్వ నిధులతో గతంలో నగర వనాల కోసం అభివృద్ధి నిధులను విడుదల చేయడం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో మొక్కుబడిగా తూతూ మంత్రంగా నగర వనాలను అభివృద్ధి పరిచి నిధుల కొరత కుంటి సాకుతో పట్టించుకొన్న దాఖలాలు లేవని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముంగమూరు తోటల వద్ద నగర వనం అభివృద్ధి చెందితే కొండ బిట్రగుంటకు ద్వైవదర్శనానికి వచ్చే యాత్రికులకు సేద తీరే అవకాశం ఉంటుంది. కావలి పట్టణంలో బాపూజీనగర్ సమీపాన ఉన్న నగర వనం అభివృద్ధి చెందితే పట్టణంలో పిల్లలు వృద్ధులు, ప్రభుత్వ ఉద్యోగులు సేద తీరే అవకాశం ఉంటుంది.కావలి ఫారెస్టు అధికారుల నిర్లక్ష్యం వలన కావలిపట్టణంలో నగరవనం బోర్డులను ఏర్పాటు చేయక పోవడం ఏమిటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జిల్లా ఫారెస్టు అధికారి మరియు కావలి ఎమ్మెల్యే కావ్యా కృష్ణారెడ్డి చొరవ తీసుకొని నగర వనాల అభివృద్ధికి కృషిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

## నిరుపయోగంగా చెత్త సంపద కేంద్రాలు





కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి కావలి నియోజకవర్గం దగదర్తి మండలంలో 20 పంచాయతీలలో చెత్త సంపద కేంద్రాలను గతంలో లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించడం జరిగింది ప్రస్తుతం చెత్త సంపద కేంద్రాలు పలుచోట్ల నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి పారిశుద్ధ్య కార్మికులు గ్రీన్ అంబాసిడర్స్ సేకరించిన చెత్త సంపద కేంద్రాలకు చేర్చకుండా రోడ్ల వెంబడి వేస్తుండడం గమనార్హం మండల పరిషత్ అధికారులు పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణ లేకపోవడంతో ఈ తంతు సాగుతోంది ప్రభుత్వం స్వచ్ఛభారత్ స్వచ్ఛందర అను నినాదాలతో పోతుండడం విశేషం చెత్త సంపద కేంద్రాలను మనుగడలోకి తెస్తే పంచాయితీలకు ఆదాయం చేకూరుతుంది. నేటి కైనా ఉన్నతాధికారులు స్పందించి దగదర్తి మండలంలో ఆకస్మికంగా సభలు నిర్వహిస్తే పలు ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## కడప అమీన్‌పీర్ దర్గాను సందర్శించిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు





వినుకొండ నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రసిద్ధి గాంచిన కడప నగరంలోని అమీన్ పీర్(పెద్దదర్గా)ను ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సందర్శించారు. గురువారం పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, డీసీసీబీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి ఆయన దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఈ సందర్భంగా తొలుత అయనకు దర్గా నిర్వాహకులు ముస్లిం సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. దర్గా చారిత్రక, సాంస్కృతిక విశిష్టతను వివరించారు. అనంతరం దర్గా సాంప్రదాయం పాటిస్తూ జీవీ ఆంజనేయులు, మక్కెనకు తలపాగా చుట్టి సత్కరించారు. అనంతరం పెద్ద దర్గాలోని హజరత్ పీరుల్లామాలిక్ సాహెబ్ మజార్‌ను దర్శించుకుని చాదర్ సమర్పించి దర్గా పీఠాధిపతి ఆరిఫుల్లా హుస్సేనీ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ పెద్దదర్గాను సందర్శించడం ఎంతో సంతోషం కలిగించిందన్నారు. అక్కడి ప్రశాంత, ఆధ్యాత్మిక వాతావరణం తనను ఎంతో ఆకట్టుకుందన్నారు కడపలో తొలిసారి నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మహానాడు కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతం కావడం పట్ల చాలా ఆనందం గా ఉందన్నారు. రాష్ట్రం మొత్తం సుభిక్షంగా ఉండాలని, చంద్రబాబు సారథ్యంలో అన్నిప్రాంతాలు సర్వతోముఖాభివృద్ధిక చెందాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ పవిత్ర స్థలం ఐక్యతకు, సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని... రాష్ట్ర ప్రజలందరూ శాంతి, సౌభ్రాతృత్వంతో జీవించాలని ప్రార్థించా అన్నారు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు.

## నాణ్యమైన ఆహారం అందించాలి



ఏలూరు : నివాస్ న్యూస్ ప్రతినిధి అన్నా క్యాంటీన్లలో నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక నరసింహారావుపేటలో ఇండోర్ స్టేడియం వద్ద ఉన్న అన్నా క్యాంటీన్‌ను బుధవారం రాత్రి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. రుచి, నాణ్యత గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పేదల ఆకలిని తీర్చేందుకు తక్కువ ధరకే నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను ఏర్పాటుచేసిందన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అన్నా క్యాంటీన్ల ద్వారా రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ఐదు రూపాయల ధర కన్నా ఎక్కువ వసూలు చేయవద్దని, ఉదయం మిగిలిన ఆహార పదార్థాలను సాయంత్రం సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ పెట్టవద్దని, అన్నా క్యాంటీన్ పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రజలు ఆహారం తిన్న తర్వాత ప్లేట్‌లను విమర్శలకు తావు లేకుండా పూర్తిగా శుభ్రం చేయాలన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుపాటి పురందేశ్వరి సూచన మేరకు ఈరోజు పుణ్య శ్లోక అహల్యాబాయ్ హోల్కర్ 300 జయంతి









రాజమహేంద్రవరం జిల్లా : నివాస్ న్యూస్ ప్రతినిధి మే 31, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుపాటి పురందేశ్వరి గారి సూచన మేరకుఈ రోజు పుణ్య శ్లోక అహల్యబాయి హెూల్కర్ 300 జయంతి సందర్భంగా రాజమండ్రి బిజెపి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర గారి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఉదయం 10 :30గంటలకు వై జంక్షన్ నుండి మంజీరా హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం మంజీరా హాల్ అహిల్యాబాయ్ హెూల్కర్ 300 జయంతి సుమారు 3000 మంది మహిళామూర్తులు ఘనంగా నిర్వహించారు ముందుగా చిన్నారులు సంస్కృత కార్యక్రమాలతో వచ్చిన కార్యకర్తలని అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఛత్తీస్గఢ్ ఉప ముఖ్యమంత్రి అరుణ్ సాహూ మరియు ఎమ్మెల్సీ సోము వీర్రాజు గారు అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి గారు ఎక్స్ ఎమ్మెల్సీ మాధవ్ గారు అహిల్యాబాయి. హెూల్కర్ గారి జీవిత విశేషాలు మరియు ఆవిడ పునరుద్ధించిన దేవాలయాలు సాహసోపేత కార్యక్రమాలు గురించి కూలంకషంగా కార్యకర్తలకు వివరించారు ఆవిడ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి అని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మల గారు , జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు మద్దిపాటి స్వర్ణ రజిని రాష్ట్ర ఉపాధ్యక్, పన్నాల లక్ష్మీ ప్రసన్న, మధుకర్ జి, తపన చౌదరి పరిమిరాధ అడబాల రామకృష్ణ ఉన్ని కృష్ణన్ కృష్ణ భగవాన్ రంగల గోపి ,కోడూరులక్ష్మీనారాయణ,క్షత్రియ బాలసుబ్రహ్మణ్యం సింగ్, కందుకూరు మనోజ్, పొట్టూరి రామ్ మోహన్ రావు, కోరగంటి సతీష్, జిల్లా మీడియా ఇంచార్జ వీర వీరాంజనేయులు, కందికొండ రమేష్ ఏనాపు యేసు కాలేపు సాయి కాకరాల పవన్ కుమార్ చింతపల్లి సతీష్, పొన్నంగి పవన్ రవిశంకర్ డాక్టర్ ఉమాదేవి ఆశిష్ ఖండవల్లి రావణ్ అడబాల గణపతి అడపా వరప్రసాద్ మోడీ సత్తిబాబు, నీళ్ల ప్రసాద్, కొల్లాపూర్ శ్రీను బియ్యం సాయి వివిధ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల అధ్యక్షులు పెద్ద ఎత్తున కార్య కర్తలు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమంలో పాల్గొన్న మంత్రివర్యులు శ్రీ కందుల దుర్గేష్





రాజమహేంద్రవరం జిల్లా:నివాస్ న్యూస్ ప్రతినిధి మే 31, ఈరోజు నిడదవోలు నియోజకవర్గం, నిడదవోలు పట్టణం, 4వ వార్డ్ మరియు 8వ వార్డ్ లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు శ్రీ కందుల దుర్గేష్ గారు..

# రాజమహేంద్రవరం ఎం డి యు ఆపరేటర్లకు మద్దతుగా మాజీ ఎంపీ మార్గాన్ని మార్గాన్ని భరత్ రామ్





రాజమహేంద్రవరం జిల్లా : నివాస్ న్యూస్ ప్రతినిధి మే31, రాజమహేంద్రవరం ఎం.డి.యు ఆపరేటర్లకు మద్దతుగా కోటిపల్లి బస్టాండ్ నుండి కోట గుమ్మం వైయస్సార విగ్రహం దాకా ర్యాలీ చేపట్టారు కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరకాలం అవుతుంది ఎంతమంది పొట్టలో కొట్టాయో ఒకసారి ఆలోచించండి రేషన్ డిపోల వల్ల కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యేలు జేబుల్లోకి డబ్బులు వెళతాయి 18,500 ఎం డి యు ఆపరేటర్ కుటుంబాలు రోడ్డు మీద పడ్డాయి .

నిన్న హైకోర్టులో కేసు నమోదు చేసాం ఎండీయూ ఆపరేట్లతో హైకోర్టులో న్యాయం జరుగుతుందని భావిస్తున్నాం ఇంకా 18 నెలలు టైముందని అప్పుడే ఎలా రద్దు చేస్తారు అని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం ఎం డి యు ఆపరేటర్లకి వైఎస్ఆర్సిపి పార్టీ అండగా ఉంటుందని మార్గాన్ని భరత్ మాటిచ్చారు

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి







ఏలూరు జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి మే 31, ఏలూరు జిల్లాటి నర్సాపురం మండలం రాజుపత్తేపల్లి గ్రామం అడ్డరోడ్ వెళ్ళే దారి వద్ద ఒక వ్యక్తి ప్రమాదంలో మరణించాడు .వివరాలు ఇలా ఉన్నాయి.శనివారం రాజ పోతేపల్లి అడ్డ రోడ్డు వద్దమోటార్ సైకిల్ మరియు టాటా ఏసీ వ్యాన్ ఎదురెదురుగా బలంగా గుద్దుకోవడంతో మోటార్ వెహికల్ పై ప్రయాణిస్తున్న జక్కుల ప్రకాష్ అనే యువకుడు మృతి చెందినట్లు తెలిసింది. యువకుడు చింతపూడి మండలం బట్టు వారి గూడెం చెందిన వ్యక్తిగా గుర్తించారు. టీ నర్సాపురం ఎస్సై జయ బాబు కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# తహసిల్దార్ కార్యాలయమును ఆకస్మికంగా సందర్శించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి



తాడేపల్లిగూడెం: నివాస్ న్యూస్ ప్రతినిధి మే 31,శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తాడేపల్లిగూడెం తహసీల్దార్ కార్యాలయము ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు, రికార్డులను పరిశీలించారు. జూన్ 21వ తేదీన జరగనున్న అంతర్జాతీయ యోగా కార్యక్రమంలో భాగంగా తాడేపల్లిగూడెం మండలంలో రిజిస్ట్రేషన్లు నమోదు శాతం తక్కువ కావడంపై స్థానిక ఎంపీడీవో ను కారణములు అడిగి తెలుసుకున్నారు. రానున్న రెండు రోజుల్లో రిజిస్ట్రేషన్ శాతం పెంచి యోగ చేయడం వలన కలిగే ఆరోగ్య సూత్రాలను ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. జూన్ 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ఎక్కువగా శాతం ప్రజలు పాల్గొనేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఖతీఫ్ కౌసర్ భాను, తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్, ఎంపీడీవో, తదితరులు ఉన్నారు.


# ఏసీబీ వలలో మరో అవినీతి అధికారి..

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వీఆర్వో గంగాధర్..



నెల్లూరు జిల్లా: నివాస్ న్యూస్ ప్రతినిధి మే 31, ఏఎస్ పేట మండలం జమ్మవరం గ్రామ సచివాలయం పై ఏసీబీ అధికారులు దాడులు.. కాకర్లపాడు గ్రామానికి చెందిన అశోక్ కుమార్ కు సంబంధించిన ఎకరా 78 సెంట్లు భూమికి పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చేందుకు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసుకున్నాడు అశోక్ కుమార్ కు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేసి ఇచ్చేందుకు 15000 డిమాండ్ చేశారు వీఆర్వో గంగాధర్.. లంచం ఇచ్చేంత స్తోమత లేకపోవడంతో ఏసీబీ ని ఆశ్రమించిన అశోక్ కుమార్..బి దీంతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పక్క ప్రణాళికతో అశోక్ కుమార్ వద్దనుండి డబ్బులు తీసుకుంతుండగా వీఆర్వో గంగాధర్ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు..జమ్మవరం గ్రామ సచివాలయంలో వీఆర్వో గంగాధర్ను ప్రశ్నిస్తున్న ఏసీబీ అధికారులు..

# జిల్లా కలెక్టరేట్లో పనిచేస్తున్న నలుగురికి కోవిడ్ పాజిటివ్






ఏలూరు జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి మే31, ఏలూరు జిల్లాలో విజృంభిస్తున్న కరోనా. జిల్లా కలెక్టరేట్ లో పని చేస్తున్న నలుగురికి కోవిడ్ పాజిటివ్ హెూం ఐసొలేషన్ లో ఉన్న నలుగురు. కలెక్టరేట్ లో పనిచేసే అందరికీ కరోనా పరీక్షలు చేసిన వైద్యులు 4 రోజుల క్రితం శాంతినగర్ లో ఇద్దరు వ్యక్తులకు కోవిడ్

# గోల్డ్ కాయిన్ అందజేత

రెడ్డిగూడెం నివాస్ న్యూస్ ప్రతినిధి మే 31: తిరువూరు క్లస్టర్ పరిధిలో రెడ్డిగూడెం మండలం, శ్రీరాంపురం పాల సంఘం నందు పాల ఉత్పత్తిదారులు మానికల శ్రీదేవి కుమార్తె చాందిని ప్రియాంక వివాహము సందర్భంగా కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ప్రవేశపెట్టిన కళ్యాణమస్తు పథకం ద్వారా అందించు రూ.20,000/- విలువ గల గోల్డ్ కాయిను తిరువూరు క్లస్టర్ మేనేజర్ టి.సాంబశివ మూర్తి, సంఘ అధ్యక్షులు నాదెళ్ల చెన్నకేశవరావు, గ్రామ సర్పంచ్ అట్లూరు శ్రీనివాసరావు చేతుల మీదుగా అందచేసినారు. ఈ కార్యక్రమంలో సంఘ పాలకవర్గ సభ్యులు, రూట్ సూపర్ వైజర్ బి.శివనాగేశ్వరావు, వేతన కార్యదర్శి చీపి అప్పారావు, మరియు రైతులు పాల్గొని, కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అమ్మవారి గరగలకు ఎమ్మెల్యే అంజిబాబు దంపతులు పూజలు



భీమవరం: నివాస్ న్యూస్ ప్రతినిధి మే 31,భీమవరం శ్రీశ్రీశ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి జ్యేష్టమాస జాతర మహెూత్సవాల్లో భాగంగా నాలుగు రోజులపాటు అమ్మవారు నగరంలో తిరుగు కార్యక్రమాన్ని దేవస్థానం నిర్వహిస్తుంది. దీనిలో భాగంగా బ్యాంక్ కాలనీలో ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), సత్యవాణి దంపతులు, వారి కుటుంబ సభ్యులు అమ్మవారి గరగలకు ప్రత్యేక పూజలను నిర్వహించి హారతులు ఇచ్చారు. జూన్ 19న అమ్మవారి నగరోత్సవం, సాయంత్రం జాతర మహెూత్సవం జరుగుతోందని దేవస్థానం అధికారులు తెలిపారు.

# యోగాపై పోటీలను సమర్థవంతంగా నిర్వహించాలి జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి



ఏలూరుజిల్లా : నివాస్ న్యూస్ ప్రతినిధి మే 31,జిల్లాలో యోగా అభ్యాసన కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం సాయంత్రం వరకు 6,16,530 మంది రిజిస్ట్రేషన్స్ పూర్తిచేసుకున్నారని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి తెలిపారు. జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమంలో 8.30 లక్షల మందిని భాగస్వాములను చేయాలనే లక్ష్యానికి శనివారం సాయంత్రం 5 గంటల వరకు 6,16,530 రిజిష్టర్ అయ్యారన్నారు. లక్ష్యానికి అనుగుణంగా రిజిస్ట్రేషన్స్ వేగవంతం చేయాలన్నారు. 303 మంది మాస్టర్ ట్రైనీల ఆద్వర్యంలో 6,114 మంది ట్రైనీలకు శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిచేయాలన్నారు. వివిధ స్థాయిల్లో యోగాకు సంబంధించిన పలు అంశాలపై పోటీలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.

# ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి, ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామకృష్ణంరాజు



ఉండి: నివాస్ న్యూస్ ప్రతినిధి మే 31,శనివారం కాళ్ల మండలం పెద్ద ఆమిరం గ్రామంలో రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి, ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో కలిసి పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘురామకృష్ణ రాజు మాట్లాడుతూ జూన్ 1వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగా పింఛన్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు. ఈరోజు పెదఆమిరం గ్రామంలో కలెక్టర్ తో కలిసి పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ముఖ్యమంత్రి ప్రతి నెల ఒక జిల్లాలో పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ఎలా అమలవుతున్నాయి, తీసుకున్న రుణాలతో ఏ విధంగా యూనిట్లు నడుపుతున్నారు అని తెలుసుకోవడానికి గ్రామంలోని జేవీ క్లాత్ ఎంబ్రాయిడరీ యూనిట్ సందర్శించడం జరిగిందన్నారు. ఎలా నడుస్తున్నది, మార్కెటింగ్ ఏ విధంగా ఉంది అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. మహిళలు బయట అధిక వడ్డీలకు డబ్బులు తీసుకుని వ్యాపారాలు చేసి నష్టపోతున్నారని, అలాంటి వారినందర్నీ ప్రభుత్వం ద్వారా బ్యాంకు రుణాలను కల్పించే ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. ముందుగా పెద ఆమిరం గ్రామము నుండి మొదలుపెట్టి అమలు చేయడం జరుగుతుందని చెప్పారుగ్రామాల్లో రోడ్లు, పంట కాలువలు, డ్రైన్లు, ఆక్రమణలకు గురు అవుతున్నాయని, రోడ్లు ఆక్రమించుకోవడం వల్ల ట్రాఫిక్ పెరిగి అంతరాయం కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ ఎంఎస్ఎస్ వేణుగోపాల్,తహసిల్దారుసుందర్సింగ్,ఎంపీడీవోతదితరశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ముగిసిన నందిగం సురేష్ పోలీసు కస్టడీ

మంగళగిరి నివాస్ న్యూస్ ప్రతినిధి వైసిపి నేత, బాపట్ల మాజీ ఎంపి నందిగం సురేష్ మూడు రోజుల పోలీసు కస్టడీ శనివారంతో ముగిసింది. ఈ నెల 17న ఉద్దండ రాయునిపాలెం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త ఇసుకపల్లి రాజుపై దాడి కేసులో నందిగం సురేష్ను పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఆయనను కోర్టులో హాజర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు. రిమాండ్లో ఉన్న సురేష్ను పోలీసులు విచారణ నిమిత్తం మూడురోజులపాటు కస్టడీకి తీసుకున్నారు. గత బుధవారం సురేష్ను తుళ్లూరు పోలీస్ స్టేషన్కు తీసుకొచ్చారు. మూడో రోజైన శుక్రవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు తుళ్లూరు సిఐ విచారించారు.

# దోషులను గుర్తించడంలో అలసత్వం వద్దు

తిరుపతి (మంగళం) :నివాస్ న్యూస్ ప్రతినిధి మే 31 వేణుగోపాల్ కాలనీ కూల్చివేత ఘటనలో దోషులను గుర్తించడంలో అలసత్వం వహిస్తున్నారని, విచారణ అధికారిగా డిఎస్పి స్థాయి వారిని కేటాయించాలని వేణుగోపాల్ కాలనీ వాసులు తిరుపతి ఎస్పి హర్షవర్ధన్‌రాజును శనివారం కోరారు. మే 26న అర్ధరాత్రి 300 మంది గుర్తు తెలియని వ్యక్తులు ఏడు జెసిబిలను, ట్రాక్టర్ తీసుకొచ్చి తమ కాలనీలోని ఇళ్లను ధ్వంసం చేశారని, బంగారం, డబ్బులు, విలువైన వస్తువులను దోచుకెళ్లారని ఎస్పికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనలో కేసు నమోదు చేయడం, విచారణ వేగవంతం చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో అలసత్వం కనిపిస్తోందని బాధితులు వాపోయారు. సిపిఎం తిరుపతి నగర కార్యదర్శి వేణుగోపాల్ మాట్లాడుతూ.. ఇళ్లను కూల్చివేసిన ఘటనలో ఇప్పటి వరకూ తిరుచానూరు పోలీసులు బాధ్యులైన వారిని గుర్తించడంలో లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందన్నారు. ఘటన జరిగి ఐదు రోజులవుతున్నా ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదన్నారు. ఘటన జరగడానికి కారకులైన విశ్రాంత ఐఆర్ఎస్ సిఎన్ రాజన్‌బాబు, ఆయన భార్య సి.నిర్మల, వెంకటరమణారెడ్డి, చంద్రగిరి మస్తాన్, మునిరెడ్డిలపై క్రిమినల్ కేసులు నమోదు



చేసి కఠినంగా శిక్షించాలని ఎస్పికి విన్నవించారు. ఫిర్యాదు చేసిన వారిలో సిపిఎం నాయకులు బుజ్జి, వేణుగోపాల్ కాలనీ నిరాశ్రయులు చంద్రకళ, పద్మావతి, రిషి, శ్రీరామ్‌నాయక్ ఉన్నారు.

# లైంగిక దాడుల ఘటనలపై హోంమంత్రి సీరియస్

అమరావతి:నివాస్ న్యూస్ ప్రతినిధి మే 31 రాష్ట్రంలో లైంగిక దాడుల ఘటనలపై హోంమంత్రి వంగలపూడి అనిత సీరియస్ అయ్యారు. కృష్ణా జిల్లా, మచిలీపట్నంలో బాలికపై లైంగిక వేధింపుల ఘటనపై ఆమె స్పందించారు. ఎస్పితో శనివారం మాట్లాడి ఘటనపై ఆరా తీశారు. వెంటనే కేసు నమోదు చేయాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో రిటైర్డు టీచర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు. చిత్తూరు జిల్లా, రేణిగుంట మండలం, చెంగారెడ్డిలో జరిగిన దారుణంపై హోంమంత్రి సీరియస్ అయ్యారు. బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ ప్రసన్నకుమార్ అనే యువకుడిని వెంటనే పట్టుకుని అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. బాలిక తల్లి ఫిర్యాదుతో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు హోంమంత్రికి పోలీసులు వివరించారు.

నిందితుడికి కఠిన శిక్ష : మహిళా కమిషన్

మచిలీపట్నంలో మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ రాయపాటి శైలజ తెలిపారు. బాలికకు మహిళా కమిషన్ అండగా ఉంటుందని చెప్పారు. బాలిక, ఆమె కుటుంబ సభ్యులతో ఫోన్‌లో శనివారం మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలిక వేధింపులు తాళలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా,



తల్లిదండ్రుల అప్రమత్తతతో ప్రమాదం నుంచి బయటపడిందని చెప్పారు. ఈ సంఘటనపై కృష్ణా జిల్లా ఎస్పితో మాట్లాడారు. పోక్సో కేసు నమోదు చేసి రోజులు గడుస్తున్నా నిందితుడిని పోలీసులు ఎందుకు అదుపులోకి తీసుకోలేదని ప్రశ్నించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# వైద్య కళాశాలలను 'ప్రైవేటు'కు ఇవ్వొద్దు : కెవిపిఎస్ డిమాండ్

అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి మే 31 కొత్తగా ప్రారంభించిన 17 వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటుపరం చేయాలనే ఆలోచనను విరమించుకోవాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఇందుకు సంబంధించి పత్రికల్లో వస్తున్న కథనాలు ఆందోళన కలిగిస్తున్నాయని సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఒడ్డుపల్లి నల్లప్ప, అంద్ర మాల్యాద్రి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మెడికల్ కళాశాలలను 66 ఏళ్ల లీజుకు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనే వాదన వినిపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి స్పష్టత ఇవ్వాలని కోరారు. వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేస్తే పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరం అవడమే కాకుండా పేద ప్రజలకు వైద్యం అందుబాటులో లేకుండా పోతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మెడికల్ సీట్లు అమ్ముకునేందుకు తెచ్చిన జిఓలు 107, 108ని రద్దు చేస్తామని విశాఖలో యువగళం పాదయాత్ర సందర్భంగా లోకేష్ హామీ ఇచ్చారని, ఈ మాటకు కట్టుబడి ఆ జిఓల రద్దుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# నేడే మాచర్లలో తెలుగు సినిమా పాటల పోటీలు

మాచర్ల నివాస్ న్యూస్ ప్రతినిధిమే 31 గాన గంధర్వుడు డాక్టర్‌ఎన్.పి బాలసుబ్రహ్మణ్యం79వ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపంలో జూన్ 1వ తేదీ ఆదివారం సాయంత్రం 7 గంటలకు డాక్టర్ ఎస్.పి బాలసుబ్రమణ్యం కళాపరిషత్ మాచర్ల వారి ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి సినిమా పాటల పోటీలను నిర్వహిస్తున్నట్లు పరిషత్ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి శనివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 1వ తేదీన ఉదయం 9 గంటలకు ఎంపిక జరుగుతుందని, ఈ ఎంపికలో 25 మంది గాయనీ గాయకులను ముగ్గురు న్యాయ నిర్ణేతలు ఎంపిక చేస్తారని,ఎంపికైన గాయనీ గాయకులతో అదే రోజు సాయంత్రం ఏడు గంటలకు పోటీలు ప్రారంభమవుతాయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్యఅతిథిగా రానున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 10,000 రూపాయలు, రెండవ బహుమతి రూ.7,000లు,మూడవ బహుమతి రూ.5,000లు, నాలుగవ బహుమతి రూ.4,000లు,5వ బహుమతి రూ.3,000 రూపాయల నగదు బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఎంపికైన మరో 20 మంది గాయనీ గాయకులకు




ఒక్కొక్కరికి 1000 రూపాయల చొప్పున కన్సోలేషన్ బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా లక్కీ డ్రా ద్వారా పదిమంది మహిళలకు వెయ్యి రూపాయలు ఖరీదు చేసే పది చీరలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాభిమానులు, కళాపోషకులు సంగీత ప్రియులు ఎస్పీ బాలసుబ్రమణ్యం అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కళా పరిషత్ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామ మూర్తి కోరారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి మాగులూరి రాంబాబు, కోశాధికారి పఠాన్ జాన్ ఖాన్, ఉపాధ్యక్షులు బాహాటం శేషగిరి రాజు,సహాయ కార్యదర్శి పులుసు శ్రీనివాసరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓరుగంటి చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు. పూర్తి వివరాలకు 9505453457, 9573786029, 9866537346 నంబర్లను సంప్రదించాలన్నారు.


# కృష్ణమ్మ పరవళ్లు, శ్రీశైలం జలాశయానికి వరద..

శ్రీశైలం నివాస్ న్యూస్ ప్రతినిధి మే 31 నైరుతి రుతుపవనాల రాకతో రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. ఎగువ పరీవాహక ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల ప్రాజెక్టు నుంచి 88,835 క్యూసెక్కులు, సుంకేశుల జలాశయం నుంచి 8,824 క్యూసెక్కుల వరద వస్తోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం శుక్రవారం ఉదయం 6 గంటల సమయానికి 818.20 అడుగులుగా ఉంది. నీటి నిల్వ 39.5529 టీఎంసీలుగా నమోదైంది. జోగులాంబ గద్వాల జిల్లాలోని జూరాల ప్రాజెక్టు కు వరద



పోటెత్తింది. వరద ప్రవాహం మొదలైన 8 గంటల్లోనే నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరుకుంది. రాత్రి 7 గంటలకు లక్ష క్యూసెక్కుల వరద వచ్చి చేరింది. దీంతో ప్రాజెక్టు 12 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఇక జూరాల నుంచి కృష్ణమ్మ పరుగులు పెట్టడంతో.. శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది.

# బాలీవుడ్ లో బడా నిర్మాణ సంస్థలో మాళవిక




సినిమా తమిళ నటి మాళవిక మోహనన్ ఇప్పటివరకు తెలుగు సినిమాల్లో నటించింది లేదు. కానీ తెలుగు ఆడియన్స్ ను మాళవిక సుపరిచితురాలే. తమిళ నటి మాళవిక మోహనన్ ఇప్పటివరకు తెలుగు సినిమాల్లో నటించింది లేదు. కానీ తెలుగు ఆడియన్స్ ను మాళవిక సుపరిచితురాలే. మాళవిక నటించిన ఎన్నో డబ్బింగ్ సినిమాలను తెలుగు ఆడియన్స్ ఇప్పటికే చూసేశారు. మాళవిక ఇండస్ట్రీలోకి వచ్చి ఆల్రెడీ పదేళ్లు దాటుతోంది. పదేళ్ల తర్వాత అమ్మడు ఇప్పుడు తెలుగులో సినిమా చేస్తుంది. మారుతి దర్శకత్వంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ది రాజా సాబ్ సినిమాలో మాళవిక లీడ్ రోల్ లో నటిస్తోంది. రాజా సాబ్ తర్వాత మాళవికకు తెలుగులో మరిన్ని ఛాన్సులు క్యూ కడతాయని అందరూ అంటున్నారు. ఇదిలా ఉంటే మాళవిక గతేడాది యుధ్ర అనే సినిమాతో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. సిద్దాంత్ చతుర్వేది హీరోగా రూపొందిన ఈ సినిమా అనుకున్న స్థాయిలో ఆడియన్స్ ను మెప్పించలేకపోయింది. ఇదిలా ఉంటే మాళవిక ఇప్పుడు మరో బాలీవుడ్ సినిమాకు సైన్ చేసిందని వార్తలు వినిపిస్తున్నాయి. రొమాంటిక్ కామెడీ జానర్ లో రూపొందనున్న ఓ భారీ ప్రాజెక్టుకు మాళవిక సైన్ చేసినట్టు తెలుస్తోంది. ఓ భారీ నిర్మాణ సంస్థ ఈ సినిమాను నిర్మించనుందని టాక్ వినిపిస్తోంది.

# రవితేజ.. పర్ఫెక్ట్ పండగ ప్లాన్

మాస్ మహారాజా రవితేజ ప్రస్తుతం తన కెరీర్‌ను మళ్లీ ట్రాక్‌లోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాడు. ఇటీవల వరుస అపజయాలతో వెనుకబడ్డ రవితేజ, తన తదుపరి సినిమాలకు చాలా జాగ్రత్తగా స్క్రిప్టులు ఎంపిక చేసుకుంటున్నాడు. మాస్ జాతర అనే హై వోల్టేజ్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌తో త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే, తాజాగా మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఫిలింనగర్‌లో చక్కర్లు కొడుతోంది. రవితేజ కూడా వెంకటేష్ తరహాలో టార్గెట్ సెట్ చేసుకున్నట్లు తెలుస్తోంది.

ఇటీవల వెంకటేష్ – అనిల్ రావిపూడి కాంబినేషన్లో వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఏ రేంజ్ లో హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వెంకీ కెరీర్ లో బిగ్గెస్ట్ గ్రాసర్ గా 300 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టడం విశేషం. ఈ సినిమా సక్సెస్ కావడానికి కాంబినేషన్ ఒక కారణమైతే రిలీజ్ స్లాట్ మరో ముఖ్యమైన రీజన్. ఇక రవితేజ కూడా వచ్చే ఏడాది సంక్రాంతి బరిలోకి దిగబోతున్నాడట. సాధారణంగా సంక్రాంతి టాలీవుడ్‌కు బిగ్గెస్ట్ సీజన్. ప్రతి పెద్ద హీరో తన సినిమాను ఈ పండగ సీజన్‌లో రిలీజ్ చేయాలని చూస్తాడు.

ఇప్పటివరకు ఎన్టీఆర్–ప్రశాంత్ నీల్, చిరంజీవి–అనిల్ రావిపూడి ప్రాజెక్ట్‌లు



ఈ ఫెస్టివల్ సీజన్ కోసం లైన్‌లో ఉన్నాయి. ఇప్పుడు ఈ పోటీకి మాస్ మహారాజా కూడా జాయిన్ అవుతుండటంతో సినిమాపై మరింత ఆసక్తి పెరిగింది. సంక్రాంతి సక్సెస్ రేషియోలో ఉన్న అనిల్ ఈసారి చిరంజీవితో వస్తున్నారు కాబట్టి ఆ సినిమాకు పోటీగా నిలవడం అంత ఈజీ కాదు. అయితే రవితేజ కూడా ఓ ప్లానింగ్ తోనే వస్తున్నాడు. తన కొత్త సినిమాను క్లాస్ మేకర్ కిషోర్ తిరుమల దర్శకత్వంలో చేయబోతున్నాడనే న్యూస్ కన్ఫర్మ్ అయింది. కిషోర్ తిరుమల సినిమాలకు యూత్, ఫ్యామిలీ ఆడియన్స్‌లో మంచి క్రేజ్ ఉంటుంది.

నేను శైలజ, చిత్ర లహరి వంటి ప్రాజెక్ట్స్‌తో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకున్న దర్శకుడు, రవితేజతో కలిసి ఏ తరహా కథను తీసుకురాబోతున్నాడనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటి వరకు రవితేజ మాస్ యాక్షన్ పాత్రలలోనే ఎక్కువ కనిపించాడు. అయితే, ఈసారి మాత్రం ఫ్యామిలీ, ఎమోషనల్ ఎలిమెంట్స్ కూడా ఉండేలా స్క్రిప్ట్‌ను ప్లాన్ చేసినట్లు సమాచారం. దీంతో ఇది సంక్రాంతికి పర్ఫెక్ట్ సినిమా అవుతుందనే ఆలోచనలో ఉన్నారట.

వెంకటేష్ తరహాలోనే మాస్ రాజా కూడా సంక్రాంతి టైమ్ లో సీజన్ కు తగ్గ కాంటెంట్ తో హిట్టు కొట్టాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సినిమాను సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నాడు. గతంలో దసరా, రామారావు ఆన్ డ్యూటీ లాంటి సినిమాలను నిర్మించిన ఈ నిర్మాత ఇప్పుడు రవితేజ – కిషోర్ ప్రాజెక్టును కూడా గ్రాండ్ గా నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. మాస్, క్లాస్ మిక్స్‌గా రూపొందనున్న ఈ సినిమా, సంక్రాంతి రిలీజ్ కోసం ముందుగానే ప్లాన్ చేయబడింది.

# ఎప్పుడు ఏ వైపు నుంచి ఫోటో తీస్తారో తెలీదు!

ఇటీవలి ఇంటర్వ్యూలో ఆమె శరీర తత్వం, దాంతో పాటే వచ్చిన ఇమేజ్‌ని మేనేజ్ చేయాల్సిన అవసరం గురించి మాట్లాడింది. బాడీ ఇమేజ్‌తో తన కష్టాల గురించి ఎప్పుడూ ఓపెన్‌గా చెప్పే నటి సోనాక్షి సిన్హా, తన అధిక బరువు గురించి ఎప్పుడూ ఓపెన్ గా మాట్లాడుతుంది. ప్లస్ సైజ్ తనకు ఎప్పుడూ అడ్డంకి కాదని ధైర్యంగా చెబుతుంది. ఇటీవలి ఇంటర్వ్యూలో ఆమె శరీర తత్వం, దాంతో పాటే వచ్చిన ఇమేజ్‌ని మేనేజ్ చేయాల్సిన అవసరం గురించి మాట్లాడింది. దీని కారణంగా పబ్లిక్ లో గోప్యత విషయమై గందరగోళం నెలకొంటుందని, భారతదేశంలో ఈ విషయంపై జాగ్రత్త వహించాలని సోనాక్షి అంది. అలాగే తాను భారతదేశంలో స్విమ్మింగ్‌ను ఎందుకు ఇష్టపడను?అనే విషయాన్ని కూడా మాట్లాడింది. ఈత దుస్తులను ధరించేటప్పుడు.. ముఖ్యంగా పెరిగే వయసులో నేను ఎల్లప్పుడూ స్పృహతో ఉన్నాను. నేను ముంబయిలో లేదా ఈ దేశంలో ఈత కొట్టను.ఎందుకంటే ఎవరైనా రహస్యంగా ఫోటో తీసి ఎప్పుడు ఎక్కడికి పంపుతారో నాకుతెలియదు. ఇది ఇంటర్నెట్‌లో షికార్ చేయడం నాకు ఇష్టం లేదు. నేను భారతదేశం వదిలి



ఎక్కడికైనా వెళ్లినప్పుడుఈతకొడతాను.అనిస్పష్టంగా చెప్పింది. సినిమాఈ భయంవెనక ఏదోఒకకారణం ఉంటుంది.అలాగే నన్ను బరువుతగ్గాలనిఅమ్మఎప్పుడూ చెబుతూ ఉండేదని, కానీదానికి విరుద్ధంగా చేయడానికి ఇష్టపడేదానిని అని కూడా సోనాక్షి తన మొండితనం గురించి చెప్పింది.చిన్న పిల్లలుగా మనస్తత్వాలు అలా ఉంటాయి. కానీ మా అమ్మ నాకు చెప్పడం మానేసిన రోజునే నా బరువు గురించి నేను ఏదైనా చేయాల్సిన అవసరం ఉందని నాకు అనిపించిందని తెలిపింది.

## నివాస్ సినిమా న్యూస్

# బికినీ బ్యూటీ సోనాల్ పర్ఫెక్ట్ టోన్డ్ లుక్



బాలయ్య–బోయపాటి కాంబినేషన్ సినిమాల్లో నటించిన ఈ ముంబై బ్యూటీ కెరీర్ లో కొన్ని చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్లను అందుకుంది సోనాల్ చౌహాన్ పరిచయం అవసరం లేదు. బాలయ్య–బోయపాటి కాంబినేషన్ సినిమాల్లో నటించిన ఈ ముంబై బ్యూటీ కెరీర్ లో కొన్ని చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్లను అందుకుంది. అయితే సక్సెస్ ఉన్నా ఈ భామకు ఏదీ కలిసి రాలేదు. ప్రభాస్ ఆదిపురుష్ చిత్రంలో అతిథి పాత్రలో కనిపించిన ఈ బ్యూటీ బంగ్లాదేశ్ కి చెందిన ప్రముఖ పంపిణీదారుడు నిర్మిస్తున్న ఓ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీలో ఛాన్స్ కల్పించాడు. థర్డ్ పేరుతో ఈ మూవీ డాలీవుడ్ (బంగ్లాదేశ్) లో విడుదల కావాల్సి ఉంది. అయితే దానికి సంబంధించిన సరైన అప్ డేట్ లేదు. సౌత్ లో అన్ని పరిశ్రమలతో సంబంధాలు ఉన్నా, హిందీ పరిశ్రమను సోనాల్ ఎప్పటికీ వదిలిపెట్టదు. తాజాగా సోనాల్ చౌహాన్ షేర్ చేసిన ఫోటోషూట్ ఒకటి అంతర్జాలంలో సునామీ స్పీడ్ తో దూసుకుపోతోంది. సోనాల్ మతిచెడే బికినీ ఫోటోషూట్ లో టోన్డ్ లుక్ తో ఆకట్టుకుంది. తన కళ్లకు అందమైన బ్లాక్ రేబాన్ ని ధరించి మోడ్రన్ టచ్ ఇచ్చింది. బికినీపై మెస్సీ స్లిప్ ఆన్ డ్రెస్ ధరించిన చౌహాన్ రకరకాల భంగిమల్లో ఫోజులిచ్చింది. సోనాల్ స్పెషల్ ఫోటోషూట్ వేగంగా యూత్ లోకి దూసుకెళుతోంది. వరుస ఫోటోషూట్లతో గ్యాప్ లెస్ గా సోనాల్ ప్రయత్నం చూసి, తిరిగి టాలీవుడ్ అవకాశాలు కల్పిస్తుందేమో చూడాలి.